
# నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

బుధవారం 16, అక్టోబర్ 2024 | 16 పేజీలు

## ఉర్సు ఉత్సవాలలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలి


**- జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి**

నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త: నల్గొండ పట్టణంలోని సయ్యద్ లతీఫ్ ఉల్లా షా ఖాద్రి ఉర్సు ఉత్సవాలపై మంగళవారం ఆయన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్‌తో కలిసి జిల్లా అధికారులతో కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో సమీక్షించారు.



2లో...

# వీడని చిక్కుముడులు



**తొలగని సమస్యలు**

**అన్నదాతలకు తప్పని రుణమాఫీ తిప్పలు**

**స్పష్టత ఇవ్వని అధికార యంత్రాంగం**

భువనగిరి, ప్రభాతవార్త : రుణమాఫీ ప్రక్రియలో నెలకొన్న చిక్కుముడులు నెలలు గడుస్తున్నా తొలగిపోకపోతుండడంతో అనేకమంది రైతులు నిత్యం బ్యాంకుల చుట్టూ చెప్పులు అరిగేలా తిరగాల్సిన దుస్థితి గ్రామీణ ప్రాంతాల్లో నెలకొంది. బ్యాంకర్ల చేసిన తప్పిదాల మూలంగా అన్నదాతలు నోటికాడికి అందే రుణమాఫీ నిధులను పొందకుండా పోయిన సంఘటనలు అనేకం ఉన్నాయి. గత మూడు మాసాల కింద రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రుణమాఫీ ప్రక్రియకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినప్పటికి బ్యాంకు సిబ్బంది చేసిన పొరపాట్ల మూలంగా అనేకమంది రైతు కుటుంబాలకు రుణమాఫీ నిధులు అందని ద్రాక్షలా మారాయి. కేవైసీ నమోదులో తప్పులు నమోదు చేసినందున కుటుంబాలకు సంబంధం లేని కుటుంబసభ్యుల వివరాలు నమోదు కావడంతో ప్రభుత్వం నిర్ణేశించిన రూ.2లక్షలకు పైన రుణం పరిమితి పెరిగినట్లు గణాంకాలు వెల్లడి కావడంతో మూడు విడతల్లో మాఫీ చేసిన నిధులు కనీసం రూ.50వేల లోపు రుణాలు ఉన్న రైతు కుటుంబాలకు ప్రయోజనం చేకూరని సంఘటనలు అనేకం ఉన్నాయి. ప్రభుత్వం తొలుత రూ.లక్ష, మలి విడత రూ.1.5 లక్షలు, మూడవ విడత రూ.2లక్షల లోపు పంట రుణాలు పొందిన రైతు కుటుంబాలకు రుణమాఫీ నిధులను విడుదల చేసే కార్యక్రమానికి నిధులను విడుదల చేసింది.

2 లో..



2 లో..

# నేడు విధుల్లో చేరనున్న నూతన ఉపాధ్యాయులు

**పోస్టింగ్ ఆర్డర్ల స్వీకరణ**

**జిల్లాలో 322 మంది ఉపాధ్యాయులు**

**ఎంపిక మెరిట్ ప్రకారము కౌన్సిలింగ్**

**తీరనున్న ఉపాధ్యాయుల కొరత**

ప్రభాతవార్త, సూర్యాపేట : 2024 డీఎస్సీలో ఎంపికైన ఉపాధ్యాయులు నేడు కేటాయించిన పాఠశాలల్లో విధుల్లో చేరనున్నారు. మంగళవారం విద్యాశాఖ కార్యాలయంలో మెరిట్ ప్రకారం కౌన్సిలింగ్ నిర్వహించి పోస్టింగ్ ఆర్డర్లు ఇచ్చారు. దీంతో బుధవారం పోస్టింగ్ ఆర్డర్లు తీసుకున్న ఉపాధ్యాయులంతా ఆయా పాఠశాలల్లో చేరాలని విద్యాశాఖ అధికారులు ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వము నోటిఫికేషన్ జారీ చేసిన నాలుగు నెలల్లోనే నియామకపు ప్రక్రియను పూర్తిగావించి నూతన ఉపాధ్యాయులంతా పాఠశాలల్లో చేరేలా చర్యలు తీసుకుంది.

## పారదర్శకంగా ధాన్యం కొనుగోళ్లను నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగే**



2లో...

భువనగిరి ప్రభాతవార్త: వానాకాలం(ఖరీఫ్) - 2024-25 సీజన్ వరి ధాన్యం(సన్న రకం, దొడ్డు రకం) కొనుగోళ్లను ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా సక్రమంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగే సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ సమావేశం మందిరంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ బెన్ షాలోమ్‌లతో కలిసి జిల్లా కలెక్టర్ హనుమంతు కె.జెండగే వానాకాలం(ఖరీఫ్) 2024-25 సీజన్ వరి ధాన్యం ( సన్న రకం, దొడ్డు రకం) కొనుగోలుపై ఏఈఓలు, డీపీఎంలు, ఏపీఎంలు కొనుగోలు కేంద్రాల నిర్వహకులు, కమ్యూనిటీ కో-ఆర్డినేటర్‌లకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.

## ప్రజలకు సత్వర న్యాయం జరిగే విధంగా

# పని చేయాలి

**ఫ్రెండ్లీ పోలీసింగ్‌తో ప్రజలకు చేరువవ్వాలి**

**పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎస్పీ**

నార్కట్‌పల్లి, అక్టోబర్ 15 ప్రభాతవార్త: అందుబాటులో అన్ని వనరులను, సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుంటూ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి సమర్థవంతమైన సేవలు, సత్వరన్యాయాన్ని అందజేసేలా పోలిసు సిబ్బంది కృషి చేయాలని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ సూచించారు.



2 లో..

# నేడు విధుల్లో చేరనున్న నూతన ఉపాధ్యాయులు

మొదటి పేజి తరువాయి...

ప్రభుత్వము నోటిఫికేషన్ జారీ చేసిన నాలుగు నెలల్లోనే నియామకపు ప్రక్రియను పూర్తిగావించి నూతన ఉపాధ్యాయులంతా పాఠశాలల్లో చేరేలా చర్యలు తీసుకుంది. అధికారులు కూడా నియామక ప్రక్రియ వేగవంతం చేసి అనుకున్న సమయానికి ముందుగానే నియామకాలు పూర్తిగావించి జాప్యం జరుగుతుందని అభ్యర్థులు భావించినప్పటికి ప్రభుత్వము, అధికారులు మాత్రం నిర్లక్ష్యం చేయకుండా ప్రక్రియను వేగంగా పూర్తి చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరతను తీర్చి పాఠశాలలను బలోపేతం చేసేందుకు గాను చర్యలు తీసుకున్నారు. కొత్తగా ఉపాధ్యాయులుగా ఎంపికైన వారు జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో మూడు రోజుల నుండి నియామక ఆర్డర్స్ కాపీల జిరాక్స్, జాయినింగ్ లెటర్స్ సమర్పించారు. డీఈవో కార్యాలయంలో మంగళవారం స్కూల్ అసిస్టెంట్లు, ఎస్జిటిల ఖాళీల జాబితాలను ప్రదర్శించారు. తమకు నచ్చిన పాఠశాలను కొత్తగా ఎంపికైన ఉపాధ్యాయులు ఎంపిక చేసుకోగానే వెంటనే పోస్టింగ్ ఇచ్చారు. మెరిట్ (ర్యాంకుల) ఆధారంగా ఖాళీ పోస్టులను ఎంపిక చేసుకునేందుకు అవకాశం కల్పించారు. మాన్యువల్ కౌన్సిలింగ్ నిర్వహించి ఎంపిక చేసుకున్న పాఠశాలకు పోస్టింగ్ ఇచ్చారు. ఎంపికైన ఉపాధ్యాయులంతా తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో జిల్లా విద్యాశాఖ కార్యాలయానికి వచ్చారు. మాన్యువల్ కౌన్సిలింగ్ నిర్వహించి వెంటనే పోస్టింగ్ ఆర్డర్లను అందజేసి నేడు విధుల్లో చేరాలని ఆదేశించారు. జిల్లాలో 322 పోస్టులు భర్తీ చేశారు. 215 ఎస్జిటీలు, 83 స్కూల్ అసిస్టెంట్లు, 19 లాంగ్వేజ్ పండితులు, 5 పీఈటీ పోస్టులే ఖాళీగా ఉన్నాయి. జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల్లో 687 ఖాళీలు ఉన్నట్లు విద్యాశాఖ అధికారులు పేర్కొన్నారు. ఎక్కువగా ఎస్జిటీ పోస్టులే ఖాళీగా అయ్యాయి. ఈ క్రమంలో వెంటనే డీఎస్సీని నిర్వహించి నూతన ఉపాధ్యాయులను నియమించడంతో ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత తీరుతుంది. స్కూల్ అసిస్టెంట్ల నియామకంతో ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత తీరి మెరుగైన ఫలితాలు సాధించే అవకాశం ఉందది. ఇదిలా ఉండగా రాష్ట్ర ప్రభుత్వము ప్రభుత్వ విద్యను బలోపేతం చేసేందుకు అన్ని రకాల చర్యలను తీసుకుటుంది. మన ఊరు మనబడి పథకంలో పాఠశాలల్లో సౌకర్యాలను కల్పించారు. దీంతో విద్యార్థుల సంఖ్య పెరిగింది. ఆంగ్ల భాషలో చదువుకునే అవకాశం కలిగింది. అమ్మ ఆదర్శ పాఠశాలల్లో భాగంగా కనీస సౌకర్యాలు కల్పించడంతో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల ఇబ్బందులు తొలిగాయి. గురుకుల విద్యను బలోపేతం చేయడంతో పాటు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ గురుకులాలను కూడా ప్రభుత్వము ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటుంది. కార్పొరేట్ విద్యను విద్యార్థులకు అందించే లక్ష్యంతో ప్రభుత్వము గురుకులాలను మరింత బలోపేతం చేస్తుంది. ఏది ఏమైనప్పటికి డిస్సీ 2024 ద్వారా ఉపాధ్యాయుల నియామకము పూర్తి చేయడంతో ఉపాధ్యాయుల కొరత తీరడంతో విద్యార్థులు, తల్లిదండ్రులు, ఎస్ఎంసి సభ్యులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# ఉర్సు ఉత్సవాలలో ఏలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలి





మొదటి పేజి తరువాయి...

ఉర్సు ఉత్సవాలు గతంలో కంటే ఇంకా బాగా నిర్వహించేలా ప్రణాళికతో ముందుకెళ్లాలని జిల్లా కలెక్టర్ అన్నారు. ఉత్సవాల సందర్భంగా ప్రజలకు ఏలాంటి ఇబ్బంది కలగకూడదన్నారు. ఉత్సవాలకు వచ్చే ప్రజలకు అవసరమైన తాగునీరు, శానిటేషన్ వంటి అన్ని సౌకర్యాలు కల్పించాలన్నారు. 16న ఉర్సు ఉత్సవాలు ప్రారంభమవుతాయని 17న గంధం ఊరేగింపు ఉంటుందని చెప్పారు. ఉత్సవాల సందర్భంగా ఏలాంటి సంఘటనలు జరగకుండా శాంతియుతంగా ఉత్సవాలు జరిగేలా చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులతో కోరారు. ఆర్డీవో డిఎస్పీలు ఉత్సవాలను పర్యవేక్షించాలని చెప్పారు. ఉర్సు ఉత్సవాలు జరిగే చోట తాగునీరు, శానిటేషన్ను నల్గొండ మున్సిపల్ కమిషనర్, జిల్లా పంచాయతీ అధికారి, మిషన్ భగీరథ ఎస్ఈలు ఏర్పాటు చేయాలని చెప్పారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ సయ్యద్ లతీఫ్ ఉల్లా షా ఖాద్రి ఉర్సు ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించేందుకు అవసరమైన బందోబస్తు ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఇందుకు గాను సంబంధిత అధికారులు అన్ని అంశాలపై సమగ్రంగా చర్చించి ఉత్సవాలను ప్రశాంతంగా, శాంతియుతంగా జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఉర్సు ఉత్సవాలు జరిగే చోట పార్కింగ్, క్యూలైన్ల ఏర్పాటు, బారికేడింగ్ వంటివి ఏర్పాటు చేయాలని అన్నారు. రాత్రి సమయంలో బందోబస్తుకు గార్డును ఏర్పాటు చేస్తామని, ట్రాఫిక్ను నియంత్రించడం జరుగుతుందని సిసి కెమెరాలు సైతం ఏర్పాటు చేయనున్నట్లు ఆయన వెల్లడించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి.పూర్ణచంద్ర, అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, ఇన్చార్జి ఆర్డిఓ శ్రీదేవి, పలువురు జిల్లా అధికారులు, డిఎస్పీ శివరామిరెడ్డి, నల్గొండ మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్, పోలీస్, ఇతం అధికారులు తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

# ప్రజలకు సత్వర న్యాయం జరిగేవిధంగా పని చేయాలి

మొదటి పేజి తరువాయి...




మంగళవారం నల్లగొండ సబ్ డివిజన్ పరిధిలోని నార్కట్పల్లి పోలిస్ స్టేషన్ను ఆయన సందర్శించి సిబ్బంది పని తీరు, పోలిస్ స్టేషన్ పరిధిలోని స్థితిగతుల గురించి ఎస్సైలను అడిగి తెలుసుకున్నారు. రిసెప్షన్ మేనేజ్మెంట్, ఉమెన్ హెల్ప్ డెస్క్, స్టేషన్ రైటర్, లాక్ అప్, యస్.హెచ్.ఓ రూమ్ తదితర ప్రతేశాలలో కలిగ తిరిగి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కమ్యునిటీ పోలిసింగ్ ద్వారా గ్రామాలలో సిసి టివిల వినియోగంపై అవగాహన కల్పించడంతో పాటు వాటి ఏర్పాటు, సైబర్ క్రైమ్, డయల్ 100 వాటి వినియోగంపై విద్యార్థులకు, ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. జాతీయ రహదారిపై ప్రమాదాలు జరుగకుండా ప్రతి రోజు డ్రంక్ అండ్ డ్రైవ్లు నిర్వహించాలని, దొంగతనాలు జరుగకుండా పగలు రాత్రి పెట్రోలింగ్ ద్వారా ముందస్తు నివారణ చర్యలు తీసుకోవాలని, బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. అసాంఘీక కార్యకలాపాలు, గంజాయి, జూదం, అక్రమ ఇసుక, పిడిఎస్ రవాణా లాంటి వాటిపై ప్రత్యేక దృషి ట సారించి నేరాలను నియంత్రించాలని సూచించారు. ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి జవాబుదారీగా ఉండి బాధితులకు న్యాయం చేయడానికి కృషి చేయాలని సిబ్బందికి తెలిపారు. ఆయన వెంట నల్లగొండ డిఎస్పి శివరాం రెడ్డి, చిట్యాల సిఐ నాగరాజు, నార్కట్పల్లి ఎస్సై క్రాంతి కుమార్, పోలిస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.



# వీడని చిక్కుముడులు

మొదటి పేజి తరువాయి...

కేవైసీ నమోదులో తప్పులు నమోదు చేసినందున కుటుంబాలకు సంబంధం లేని కుటుంబసభ్యుల వివరాలు నమోదు కావడంతో ప్రభుత్వం నిర్ధేశించిన రూ.2లక్షలకు పైన రుణం పరిమితి పెరిగినట్లు గణాంకాలు వెల్లడి కావడంతో మూడు విడతలల్లో మాఫీ చేసిన నిధులు కనీసం రూ.50వేల లోపు రుణాలు ఉన్న రైతు కుటుంబాలకు ప్రయోజనం చేకూరని సంఘనటలు అనేకం ఉన్నాయి. ప్రభుత్వం తొలుత రూ.లక్ష, మలి విడత రూ.1.5లక్షలు, మూడవ విడత రూ.2లక్షల లోపు పంట రుణాలు పొందిన రైతు కుటుంబాలకు రుణమాఫీ నిధులను విడుదల చేసే కార్యక్రమానికి నిధులను విడుదల చేసింది. ఇదిలా ఉండగా ... బ్యాంకు ఖాతాల్లో ఒక పేరు, రైతు పట్టాదారుపాస్ పుస్తకాల్లో మరో పేరు, ఆధార్కార్డు వివరాల్లో మరో పేరు ఉండడంతో రుణమాఫీ ప్రయోజనం రైతుల దరికి చేరలేదు. ఇదిలా ఉండగా ... డిశంబర్ 09, 2023లోపు రూ.2లక్షలలోపు పంట రుణాలు పొందిన రైతులందరికి మాఫీ నిధులను జమ చేస్తున్నట్లు ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలను జారీ చేసిన రుణమాఫీ నిధులను విడుదల చేసే నాటికి పంట రుణాలు పొందిన అప్పు ఖాతాలు క్లోజ్ చేయకుండా ఉండాలనే నిబంధనలను వాణిజ్య బ్యాంకులు ముందు పెట్టడంతో తీసుకున్న రుణాలను ప్రభుత్వం నిర్ధేశించిన గడువు తరువాత తిరిగి చెల్లించిన రైతులకు మొండి చెయ్యే మిగిలింది. ఈ పరిస్థితి ప్రధానంగా వాణిజ్య బ్యాంకుల్లో నెలకొంది. యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలో 21 సహాకార సంఘాల పరిధిలో సుమారుగా 16,709 మంది రైతులకు గాను రూ.10,358లక్షలు మాఫీ జరగాల్సి ఉండగా ... ప్రభుత్వం మాఫీ చేసిన మూడు విడుతల్లో కేవలం 10,578 మంది రైతులకు గాను రూ.61,57లక్షల రూపాయలు మాత్రమే రైతుల ఖాతాలో ప్రభుత్వం జమ చేసింది. కాగా మొదటి విడత జిల్లాలో 36047 మంది రైతులకు గాను రూ.198.11కోట్లు రెండవ విడతలో 17,991 మంది రైతులకు గాను రూ.176.12కోట్లు, మూడవ విడుతలో 13,011 మంది రైతులకు గాను రూ.164.66 కోట్ల చొప్పున జిల్లాలో 67,049 మంది రైతులకు గాను రూ.538.89 కోట్లు రుణామఫీ నిధుల కింద రైతుల ఖాతాలో జమ చేశారు. కాగా ... 60 శాతం దాటి రుణమాఫీ నిధులు రైతుల ఖాతాలో జమకు నోచుకోకుండా పోవడంతో సాంకేతిక కారణాలతో రూ.2లక్షల లోపు ఆగిపోయిన రుణమాఫీ నిధుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం నుంచి స్పష్టత కరువు అవ్వడంతో నిత్యం అనేకమంది రైతులు గ్రామీణ ప్రాంతాల్లోని బ్యాంకుల చుట్టూ చెప్పులు అరిగేలా తిరుగుతూనే ఉన్నారు. వాస్తవంగా సాంకేతిక సమస్యలను అధిగమించి రూ.2లక్షల లోపు పంట రుణాలు పొందిన రైతుల వివరాలను సేకరించి సాంకేతిక సమస్యలను పరిష్కరించి రూ.2లక్షలకు పైన ఉన్న రైతు కుటుంబాల రుణమాఫీపై ప్రభుత్వం స్పష్టత ఇస్తే తప్ప గ్రామీణ ప్రాంతాలలో నెలకొన్న గందరగోళ పరిస్థితులు ఇప్పట్లో తొలగిపోయే అవకాశాలు కనుచూపు మేర కనిపించడం లేదు. ప్రభుత్వం నిర్ధేశించిన గడువు లోపు రుణాలు కలిగి ఉండి ప్రభుత్వం రుణమాఫీ నిధులు విడుదల చేసే నాటికి క్లోజ్ అయిన అప్పు ఖాతాల రైతుల నిధులను సైతం నేరుగా రైతుల సేవింగ్ ఖాతాలో జమ చేస్తే తప్ప ఉపశమనం కలగని వాతావరణం కనిపిస్తుంది. ఇప్పటికైనా సాంకేతిక సమస్యల పరిష్కారానికి చెక్ పెట్టి ప్రభుత్వం నిర్ధేశించిన లక్షల మేరకు రూ.2లక్షల మాఫీ నిధులను రైతుల ఖాతాలో జమ చేసి రైతు కుటుంబాలకు బాసటగా నిలవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## పారదర్శకంగా ధాన్యం కొనుగోళ్లను నిర్వహించాలి

మొదటి పేజి తరువాయి...

మంగళవారం జిల్లా కలెక్టరేట్ సమావేశం మందిరంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ బెన్ షాలోమ్లతో కలిసి జిల్లా కలెక్టర్ హనుమంతు కె.జెండగే వానాకాలం(ఖరీఫ్) 2024-25 సీజన్ వరి ధాన్యం( సన్న రకం, దొడ్డు రకం) కొనుగోలుపై ఏఈఓలు, డీపీఎంలు, ఏపీఎంలు కొనుగోలు కేంద్రాల నిర్వహకులు, కమ్యూనిటీ కో-ఆర్డినేటర్లకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో నాలుగు లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు రానుందని అన్నారు. అలాగే జిల్లాలో 369 కొనుగోలు సెంటర్లను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అందులో 322 దొడ్డు రకం, 47 సన్న రకం వరి ధాన్యం సేకరణకు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మొదటిసారిగా ప్రతిష్టాత్మకంగా సన్న రకం ధాన్యంపై రూ.500 బోనస్ ఇవ్వనున్నట్లు తెలిపారు. గ్రేడ్ ఏ ధాన్యానికి క్వింటాకు 2320 మద్దతు ధర, సాధారణ రకానికి రూ.2300గా ప్రభుత్వం మద్దతు ధర ప్రకటించిందని అన్నారు. రైతులు శుభ్ర పరిచిన ధాన్యాన్ని సెంటర్లకు తీసుకొని రావాలని అన్నారు. ధాన్యం కొన్న మూడు రోజులోనే రైతులకు చెల్లింపు చేయడం జరుగుతుందని అన్నారు. ఈ నేపథ్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో సన్న, దొడ్డు రకానికి వేర్వేరుగా రికార్డులను సరైన విధంగా నిర్వహించాలని, మామెంట్ ప్లాన్ రిజిస్టర్లను సన్న, దొడ్డు రకానికి వేరుగా నిర్వహించాలన్నారు. ఈ రిజిస్టర్లలో రైతు పేరు, ఫోన్ నెంబర్, సమయం, స్థలం, రైతు సంతకం తప్పనిసరిగా తీసుకోవాలని తెలిపారు. ఐకేపీ సెంటర్లలో రైతులకు త్రాగునీరు, కూర్చోవడానికి వసతి సౌకర్యం కల్పించాలన్నారు. ఈ కొనుగోళ్లపై ప్రత్యేక దృష్టి సారించాలని, ఏ కేంద్రంలో అయినా ఈ సన్నాలకు రూ.500 బోనస్ పట్ల అవకతవకలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గన్నీ బ్యాగులు, టార్పాలిన్లు, డయల్ గ్రెయిన్ క్యాలిబర్లు, చెక్ పోస్టులు, టోకెన్ల జారీ, వేయింగ్ మెషీన్లు, ప్యాడీ క్లీనర్లు, తదితరాల ఏర్పాటుకు అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు. వానాకాలం ధాన్యం కొనుగోలులో ఏవైనా సమస్యలు తలెత్తిన రైతులు లేదా ఇతరులు ఈ టోల్ ఫ్రీ నెంబర్ 7995120554కు ఫోన్ చేసి తెలియజేయవచ్చని, సంబంధిత అధికారులు ఆ సమస్యను పరిష్కరించేందుకు వెంటనే చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి, రెవెన్యూ డివిజనల్ అధికారి అమరేందర్, డీసీఎస్ఓ వనజాత, డీఎం సివిస్ జగదీష్ కుమార్, డీసీఎం సునీల్ రెడ్డి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# విధేయతకే పట్టం

## నేడు మార్కెట్ పాలక వర్గ ప్రమాణ స్వీకారం

**హాలియా, ప్రభాతవార్త. అక్టోబర్ 15:** హాలియా మార్కెట్ పాలక వర్గ ప్రమాణ స్వీకారం బుధవారం హాలియాలోని లక్ష్మినర్సింహా గార్డెన్స్‌లో మద్యాహ్నం 2.30 గంటలకు నిర్వహించడానికి ఏర్పాట్లు పూర్తి చేశార. జుప్రమాణ స్వీకార కార్యక్రమానికి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు, రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, సీనియర్ నేత కుందూరు జానారెడ్డి, ఎంపీ కుందూరు రఘువీర్‌రెడ్డి, ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డిలు హాజరుకానున్నారు. పెద్దవూర మండలం చలకుర్తి గ్రామానికి చెందిన జానా కుటుంబానికి విధేయుగా ఉన్న తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డిని చైర్మన్ పదవి వరించింది. 2002లో యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులుగా రాజకీయ ప్రస్తావన ప్రారంభ ఇంచి= యువజన జిల్లా ప్రధాన కార్యదర్శిగా , ఉపాద్యాక్షులుగా సీనియర్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా, పీఏసీఎస్ పెద్దవూర చైర్మన్‌గా పని చేసి ప్రస్తుతం అనుముల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పని చేస్తున్నారు. వీరు విద్యా సంస్థలు, వ్యాపార వ్యవహారాల్లో చురుగ్గా పాల్గొంటూఇ ప్రజలతో మెరుగైన సంబంధాలు కలిగి ఉన్నారు. అదే విధంగా వైస్ చైర్మన్‌గా తిరుమలగిరి సాగర్ మండలం బోయగూడెం గ్రామానకి చెందిన కలసాని చంద్రశేఖర్‌యాదవ్ ఎన్నికయ్యారు. డైరెక్టర్లుగా గుండెబోయిన లక్ష్మయ్య, రావులపాట శంకరయ్య, గౌస్‌బాబా, సజ్జల రఘుపతిరెడ్డి, మోసంగి వెంకటేశ్వర్లు, బోర్ల ఈదయ్య, అంగోతు పాండు నాయక్, శాగం మంగమ్మ, రమావతన రాములు, ఊరే వెంకన్న, చిట్టిపోలు యశ్వంత్, వీరమళ్ల శ్రీనివాస్, పెద్దవూర ప్యాక్స్ చైర్మన్ డైరెక్టర్లుగా ప్రమాణస్వీకారం చేయనున్నారు.





# నేరాలు-దారుణాలు

## రోడ్డు ప్రమాదంలో బాలుడు మృతి

*గరిడేపల్లి,అక్టోబర్ 15 ప్రభాతవార్త*



మండలంలోని రాయినిగూడెం వద్ద మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక బాలుడు మృతి చెందాడు. మండలంలోని రాయిని గూడెం గ్రామానికి చెందిన బెక్కం శ్రీరాం(11) తన అమ్మమ్మ వెంకటలక్ష్మితో కలిసి తమ్ముడు సాయిరాంను స్కూల్ బస్సు ఎక్కించి రోడ్డు దాటుతుండగా ఈప్రమాదం చోటుచేసుకుందని గరిడేపల్లి ఎస్ఐ చలికంటి నరేష్ తెలిపారు. శ్రీరాం రోడ్డు దాటుతున్న సమయంలో హుజుర్‌నగర్ వైపుకు వెళ్తున్న కారు అతి వేగంగా వచ్చి ఢీకొందని తెలిపారు. దీంతో శ్రీరాం తీవ్రంగా గాయపడ్డాడు. వెంటనే శ్రీరాంను హుజుర్‌నగర్ ఆసుపత్రికి తరలించగా పరిస్థితి విషమించడంతో మెరుగైన చికిత్స కోసం ఖమ్మం ఆసుపత్రికి తరలించగా అక్కడ మృతి చెందినట్లు తెలిపారు. మృతుడు శ్రీరాం తండ్రి అశోక్ పిర్యాదు మేరకు అతి వేగంగా, నిర్లక్ష్యంగా కారు నడిపి ప్రమాదానికి కారణమైన వ్యక్తిపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ నరేష్ తెలిపారు.

## నాణ్యమైన మంచి నీరు సరఫరా చేయాలి

*కొండమల్లేపల్లి, అక్టోబర్ 15 ప్రభాతవార్త:*



ప్రజలకు నాణ్యమైన మంచి నీరు సరఫరా చేయాలని దేవరకొండ సబ్ డివిజన్ మిషన్ భగీరథ డిప్యూటీ ఈఈ కేతావత్ నగేష్ మంగళవారం ఎంపీడీవో కార్యాలయంలో గ్రామ మంచినీటి సహాయకుల శిక్షణా తరగతుల సమావేశంలో అన్నారు. అంతర్గత మిషన్ భగీరథ శాఖ ఆధ్వర్యంలో గ్రామ మంచినీటి సహాయకులకు ఇస్తున్న శిక్షణా తరగతుల సమావేశంలో ఆయన మంచి నీటి సరఫరాపై పలు సూచనలు చేశారు. గ్రామాలలో మంచి నీటి సరఫరాలో తలెత్తే పైప్‌లైన్ లీకేజీ మరమ్మత్తులు చేయుట గురించి, చేతి పంపుల రిపేర్, సింగల్ ఫేజ్, త్రీఫేజ్ మోటర్ల రిపేర్, నీటి నాణ్యత తదితర అంశాలపై వారికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బాలరాజు రెడ్డి, కొండమల్లేపల్లి మిషన్ భగీరథ ఏఈఈ మల్యాద్రి, ఏఈలు శేఖర్, లింగం, శ్రీలేఖ, వెంకటేస్, ఎంపీవో నర్సింహారావు, వర్క్‌ఇన్‌స్పెక్టర్లు, హెల్పర్లు, ల్యాబ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చిట్యాల ఉన్నత పాఠశాల హెచ్‌ఎంగా గోగికార్ మాధవి



**చిట్యాల, అక్టోబర్ 15, ప్రభాతవార్త :** చిట్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం (పూర్తి అదనపు బాధ్యతలు)గా పాఠశాల సీనియర్ ఉపాధ్యాయు రాలు గోగికార్ మాధవి మంగళవారం పాఠశాలలో విధుల్లో చేరారు. గతంలో పాఠశాల హెచ్‌ఎంగా పనిచేసిన కే. కరుణాకర్ రెడ్డి ఇటీవల ఉద్యోగ విరమణ చేసిన నేపథ్యంలో జిల్లా విద్యాశాఖ అధికారి బొల్లారం భిక్షపతి సీనియర్ ఉపాధ్యాయురాలైన మాధవిని పాఠశాల హెచ్‌ఎంగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు ఆమెకు పూల మాలలు, శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్య క్రమంలో ఉపాధ్యాయులు మధుమతి, చిలకరాజు శ్రీనివాస్, పద్మజ, కోణం శ్రీనివాసులు, ఇందిరా, కవిత, సైతులు, ప్రసన్న, శైలజ, మంజుల, శంకరయ్య, సాధిక్, జానకి, తిరుమల పాల్గొన్నారు.

## ఉరివేసుకొని వ్యక్తి ఆత్మహత్య

*భూదాన్ పోచంపల్లి ప్రభాతవార్త:*



మున్సిపల్ కేంద్రంలోని గాంధీనగర్ కాలనీకి చెందిన చెక్క యాదయ్య గత కొద్ది రోజులుగా కడుపునొప్పితో బాధపడుతూ ఆ బాధను తట్టుకోలేక తాను నివసిస్తున్న అద్దె నివాసంలో ఇంట్లో ఎవరులేని సమయంలో లైలాన్ తాడుతో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లుగా స్థానిక ఎస్ఐ కంచర్ల భాస్కర్ రెడ్డి తెలియజేయడం జరిగింది.

## ఎన్నికల హామీలను అమలు చేయాలి

*చిట్యాల, అక్టోబర్ 15, ప్రభాతవార్త :*



ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని సీపీఎం జిల్లా కమిటి సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్యలు డిమాండ్ చేశారు. చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని పెద్దబావిగూడెంలో మంగళవారం నిర్వహించిన సీపీఎం సమావేశానికి వారు హాజరై మాట్లాడారు. ఆరు గ్యారంటీ పథకాలు అమలులో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని అన్నారు. పేద ప్రజల నివాస స్థలాలు, ఇండ్ల నిర్మాణం పనులు పూర్తి చేసి పేదలకు పంపిణీ చేయాలని కోరారు. మున్సిపల్ కేంద్రంలో వీధి లైట్లు, నీటి సరఫరా, కరెంటు లోవోల్టేజీ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అనంతరం పెద్దబావి గూడెం శాఖ నూతన కార్యదర్శిగా జిట్ట స్వామి, సహాయ కార్యదర్శిగా అక్కెనపల్లి నాగయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అక్కెనపల్లి నాగయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యమ్రంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యురాలు జిట్ట సరోజ, పార్టీ నాయకులు గోధుమగడ్డ వెంకట్ రెడ్డి, జిట్టస్వామి, రమేష్, సుక్క లక్ష్మమ్మ, పాల బాలనర్సమ్మ, జిట్ట రమాదేవి, బొలుగూరి రాధిక, మనీషా, పాల వరమ్మ, శ్రీదేవి పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి రెజ్లింగ్ పోటీలకు ఆదర్శవాణి పాఠశాల విద్యార్థి ఎంపిక

*దుగ్గొండి, అక్టోబర్ 15, ప్రభాతవార్త*




మండల కేంద్రం ఆదర్శవాణి పాఠశాలకు చెందిన బొమ్మగాని సాయినియాజ్ రాష్ట్ర స్థాయి రెజ్లింగ్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల చైర్మన్ రవి అన్నారు. మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ ఈ నెల 14న ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి అండర్ 19 రెజ్లింగ్ పోటీలు హన్మకొండ జెఎన్ఎస్ ఇండోర్ స్టేడియంలో నిర్వహించడం జరిగిందన్నారు. బొమ్మగాని సాయినియాజ్ 57 కేజీల విభాగంలో రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారన్నారు. ఈ నెల 16, 17వ తేదిల్లో హైదరాబాద్‌లో జరుగు రాష్ట్ర స్థాయి రెజ్లింగ్ పోటీల్లో పాల్గొంటారన్నారు. అనంతరం విద్యార్థిని బోకేలతో శాలువాలతో ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ బిక్షపతి, ప్రిన్సిపాల్ మణికంఠ రవి, కోచ్ ఇటుకాల దేవేందర్, పీఈటీలు కార్తిక్, అంజద్‌పాషా, విజయ్, చైతన్య, చందన పాల్గొన్నారు.

## పెండింగ్‌లో ఉన్న సర్పంచ్‌ల వేతనాలను ప్రభుత్వం చెల్లించాలి

*నల్లబెల్లి, అక్టోబర్ 15, ప్రభాతవార్త*



ఇటీవల ఐదు సంవత్సరాల పదవీకాలం ముగించుకొని పదవీ విరమణ పొందిన సర్పంచ్‌ల పెండింగ్‌లో ఉన్న వేతనాలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని తెలంగాణ దళిత విద్యావంతుల వేదిక జిల్లా కార్యదర్శి బట్టు సాంబయ్య ముఖ్యమంత్రిని కోరారు. ఈ సందర్భంగా మంగళవారం స్థానిక తపాలా కార్యాలయం ద్వారా ఈ సమస్య పరిష్కారం కోసం ముఖ్యమంత్రికి రిజిస్టర్ పోస్టు ద్వారా లేఖ పంపించారు. అనంతరం సాంబయ్య మాట్లాడుతూ గత సంవత్సరంన్నర కాలం నుండి గ్రామ సర్పంచ్‌లకు ప్రభుత్వం అందించే గౌరవ వేతనం నిలిచిపోవడంతో పాటు అభివృద్ధి పనుల కోసం సర్పంచ్‌లు పెట్టిన ఖర్చు సైతం ప్రభుత్వం నుండి విడుదల కాకపోవడంతో మాజీ సర్పంచ్‌లు ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కోవడంతో పాటు అప్పుల పాలు అయ్యారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి రాష్ట్ర ప్రభు త్వం వెంటనే పెండింగ్‌లో ఉన్న సర్పంచ్‌ల వేతనాలను విడుదల చేయడంతో పాటు సర్పంచ్‌లకు రావాల్సిన అభివృద్ధి పనులకు సంబం ధించిన పెండింగ్ బిల్లులను అందజేయాలని ఆయన కోరారు.




# కలాం దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయం

కోదాడ ప్రభాతవార్త:

భారత దేశ శాస్త్ర సాంకేతిక రంగాలకు విశిష్ట సేవలు అందించి దేశం కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప మహనీయుడు భారతరత్న, మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం అని స్వర్ణ భారతి ట్రస్ట్ గౌరవ అధ్యక్షులు, కలాం విగ్రహ ఫౌండర్, కిట్స్ కళాశాల చైర్మన్ నీలా సత్య నారాయణ అన్నారు. మంగళవారం అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా విజయీభవ ట్రస్ట్, స్వర్ణ భారతి చారిటబుల్ ట్రస్ట్, ఇరుకుళ్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో పట్టణంలోని గాంధీ పార్క్‌లో కలాం విగ్రహానికి ట్రస్ట్ సభ్యులు, కళాశాల విద్యార్థులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భారతదేశ ఖ్యాతిని ప్రపంచానికి చాటిన గొప్ప శాస్త్రజ్ఞుడు అని రాష్ట్రపతిగా అన్ని వర్గాల ప్రజల మన్ననలను అందుకుని ప్రపంచవ్యాప్తంగా అభిమానులను సంపాదించుకున్న గొప్ప వ్యక్తి డాక్టర్ అబ్దుల్ కలామ్ అని, దేశానికి వారు చేసిన సేవలను కొనియాడారు. నేటి యువత కలాంను ఆదర్శంగా తీసుకొని ఆయన చూపిన బాటలో నడవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో స్వర్ణభారతి ట్రస్ట్ అధ్యక్షులు



గాదంశెట్టి శ్రీనివాసరావు, ఇరుకుళ్ల ఫౌండేషన్ అధ్యక్షులు ఇరుకుళ్ల చెన్న కేశవరావు, పుల్లకాండం సాంబశివరావు, పత్తి నరేందర్, వెంపటి ప్రసాద్, గుడుగుంట్ల సాయి, పైడిమర్రి రామారావు, జగనీ ప్రసాద్, కాలంగి వెంకటేశ్వర్లు, వెంపటి వెంకటరమణ, శంకర్, రవికుమార్, కొత్త ఉపేందర్, కుక్కడపు శ్రీనివాసరావు, కుక్కడపు వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

## ఘనంగా అబ్దుల్ కలాం జయంతి వేడుకలు

కోదాడ టౌన్, ప్రభాతవార్త:



మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం జయంతి వేడుకలను కోదాడ పట్టణంలో పలువురు ఘనంగా నిర్వహించారు. స్థానిక గ్రంథాలయం వద్ద అబ్దుల్ కలాం విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా విజయీభవ ట్రస్ట్ స్వర్ణ భారతి చారటబుల్ ట్రస్ట్ ఇరుకుల్లా చెన్న కేశవరావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో కిడ్స్ కళాశాల విద్యార్థులతో నిర్వహించిన జయంతి వేడుకల్లో పలువురు మాట్లాడుతూ.. నిరుపేద కుటుంబంలో జన్మించి పట్టుదలతో సాంకేతిక నిప్పుడిగా శాస్త్రవేత్తగా భారత రాష్ట్రపతిగా ఎదిగిన ఘనత అబ్దుల్ కలాంకు దక్కిందన్నారు. నేటి యువత అబ్దుల్ కలాం ఆదర్శంగా తీసుకొని శాస్త్ర సాంకేతిక రంగాలలో భారతదేశాన్ని అగ్రస్థానంలో నిలపాలని అభిప్రాయం వ్యక్తం చేశారు. అదేవిధంగా బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో నాయకులు ఎస్కె నయీమ్, పైడిమర్రి సత్యబాబు తదితరులు పాల్గొన్నారు. కాంగ్రెస్ మైనార్టీ సెల్ ఆధ్వర్యంలో నిర్వహించిన జయంతి వేడుకల్లో పలువురు నాయకులు పాల్గొని అబ్దుల్ కలాం విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.

## తెగుళ్ళ నివారణకు సూచనలు

నడిగూడెం,అక్టోబర్15, ప్రభాతవార్త :



మండలంలోని రామాపురం గ్రామంలో వరిపైర్లకు ఆశించిన తెగుళ్ళను మంగళవారం వ్యవసాయ శాఖ అధికారులు గుర్తించారు. క్షేత్ర పర్యటన నిర్వహించి తెగుళ్ళ నివారణకు సూచనలను ఇచ్చారు. తాటాకు తెగుళ్ళు సోకడంతో ఏ ఏ మందులు ఏ మోతాదులో పిచికారి చేయాలో కోదాడ వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు ఎల్లయ్య రైతులకు సూచనలు చేశారు. సలహాలను ఇచ్చారు. వాతావరణంలో మార్పు కారణంగా తెగుళ్ళు ఆశిస్తున్నాయని ఆందోళన చెందాల్సిన అవసరం లేదని రైతులకు వివరించారు. వాతావరణ పరిస్థితులతో అధిక నత్రజని వాడడంతో తెగుళ్ళు సోకాయని అన్నారు. గ్రామాల్లో క్షేత్ర పర్యటన చేసి రైతులకు సూచనలు, సలహాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి దేవప్రసాద్, సిబ్బంది పిచ్చయ్య, రేణుక, రైతులు నర్సిహారావు, వాసు, శ్రీను, నరేందర్, తదితరులు పాల్గొన్నారు.

## ఆలయంలో అన్నదాన కార్యక్రమం

కోదాడ టౌన్, ప్రభాతవార్త:



పట్టణంలోని వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో ఉన్న అభయాంజనేయ స్వామి ఆలయంలో మంగళవారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి మంగళవారం దాతల సహకారంతో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

## రైతుల సమస్యల పరిష్కారంలో విఫలం

నడిగూడెం,అక్టోబర్15, ప్రభాతవార్త :

రైతుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైందని తెలుగు రైతు సంఘం రాష్ట్ర నాయకులు కొల్లు వెంకటేశ్వరరావు అన్నారు. ఈ నెల 16న గ్రామపంచాయతీ కార్యాలయాల ముందు నల్ల జెండాలతో రైతుల నిరసన ప్రదర్శన నిర్వహిస్తున్నందున అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. రైతాంగాన్ని మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి పుట్టగతులు ఉండవన్నారు. రూ. 2లక్షల రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చి నేటికి అమలు చేయలేదని అన్నారు. రైతులంతా ఐక్యంగా ఉద్యమించాలని అన్నారు. రైతు రుణమాఫీ, రైతు భరోసా పంటలకు బోనస్ పథకాలను అమలు చేసేలా రైతాంగం ఉద్యమించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

## ధరలను నియంత్రించడంలో ప్రభుత్వం విఫలం

నడిగూడెం,అక్టోబర్15, ప్రభాతవార్త :

కేంద్ర ప్రభుత్వం నిత్యావసర వస్తువుల ధరలను నియంత్రించడంలో పూర్తిగా విఫలమైందని మండల సీఐటీయూ కన్వీనర్ మల్లెల వెంకన్న అన్నారు. రోజు రోజుకు ధరలు పెరుగుతున్నాయని, దీంతో మధ్యతరగతి ప్రజలపై ధరలభారం పెరిగిందని అన్నారు. ఒక వైపు నిత్యావసర వస్తువులు, మరోవైపు కూరగాయల ధరలు విపరీతంగా పెరుగుతుండడంతో సామాన్య ప్రజల జీవనం ఇబ్బందిగా మారిందని అన్నారు. ప్రభుత్వాలు పండించి ధరలను అదుపు చేయడంలో శ్రద్ధ చూపాలని అన్నారు. లేని పక్షంలో సీఐటీయూ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలను చేపడతామని అన్నారు.

## ఎల్ఆర్ఎస్ స్థలాలను పరిశీలన

మునగాల ప్రభాతవార్త:

ఎల్ఆర్ఎస్ స్థలాలను స్పెషల్ ఆఫీసర్ శిరీష పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. దరఖాస్తు చేసుకున్న స్థలాలను పరిశీల భాగంగా మండల వ్యాప్తంగా చేస్తున్నట్లు చెప్పారు. అనంతరం ప్రారంభించనున్న ఐకెపి సెంటర్ల స్థలాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ఆంజనేయులు, ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్, ఏపీఓ శైలజ తదితరులు పాల్గొన్నారు.



## డబుల్‌బెడ్‌రూం ఇండ్లు అందజేయాలి

నడిగూడెం,అక్టోబర్15, ప్రభాతవార్త :

డబుల్ బెడ్‌రూం ఇండ్లు నిర్మించి నెలలు గడుస్తున్నా ... అర్హులకు అందజేయకపోవడంతో గ్రామాల్లో లబ్ధిదారులు ఎదురుచూస్తున్నారని మండల బీజేపీ ప్రధాన కార్యదర్శి మేకల నాగరాజు అన్నారు. జిల్లా వ్యాప్తంగా చాలా చోట్ల డబుల్ బెడ్‌రూం ఇండ్లు పంపిణీ చేయలేదని అన్నారు. నిర్మించిన ఇండ్లు అధ్వాన స్థితికి చేరి నిరూపయోగంగా ఉంటున్నాయని అన్నారు. కోట్ల రూపాయలను వెచ్చించి ఇండ్లు నిర్మించగా పంపిణీ చేయకపోవడంతో అర్హులకు ప్రయోజనం లేకుండా పోతుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని ప్రకటించి నెలలు గడుస్తున్నా నేటికి అమలు చేయలేదని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరు ధరఖాస్తులకే పరిమితం అయ్యిందని అన్నారు. ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి నిర్మించి ఇవ్వాలని ఆయన కోరారు.

## బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం

కోదాడ టౌన్, ప్రభాతవార్త:

మున్సిపాలిటీ పరిధిలో బాలాజీ నగర్ నందు బీజేపీ ఎస్టీ సెల్ ఆధ్వర్యంలో బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్టీస్ మోర్చా అధ్యక్షులు కళ్యాణ్ నాయక్ అధికార ప్రతినిధి అనూషాలు పాల్గొని మాట్లాడుతూ.. బీఆర్ఎస్ కాంగ్రెస్ పాలకుల చేతిలో మోసపోయిన ప్రజలు బీజేపీ వైపు మొగ్గుచూపుతున్నారు. దేశాన్ని సుస్థిరపరిచే విధంగా మోడీ అందిస్తున్న సేవలకు ఆకర్షితులై అన్ని వర్గాల ప్రజలు బీజేపీ వైపు ఆకర్షించబడుతున్నారని అభిప్రాయం వ్యక్తం చేశారు.

## విధులు సక్రమంగా నిర్వహించాలి

మునగాల ప్రభాతవార్త:



కార్యదర్శులు విధి నిర్వాహంలో సక్రమంగా నిర్వహించాలని స్పెషల్ ఆఫీసర్ శిరీష అన్నారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయం నిర్వహించిన కార్యదర్శులకు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గ్రామాల్లో ఉన్న సమస్యలపై కార్యదర్శులు ఎప్పటికప్పుడు పరిశీలించాలన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండి పనులు నిర్వహించాలన్నారు. మౌలిక సదుపాయాల కల్పనలో బాధ్యతగా వ్యవహరించాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ఆంజనేయులు, ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్, ఏపీఓ శైలజ, గ్రామాల కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## రక్షణ కవచం ఇవ్వడం హర్షనీయం

మునగాల ప్రభాతవార్త:

ప్రభుత్వం గౌడలకు రక్షణ కవచాలు ఇవ్వడం హర్షనీయమని గీతము కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గండు అంజయ్య అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గీత కార్మికుల ఇబ్బందులు తొలగించే విధంగా ప్రభుత్వం ముందస్తు ఆలోచన చేస్తుందన్నారు. ప్రభుత్వ పథకాలను గీత కార్మికులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. మంత్రి ఉత్తం కుమార్ రెడ్డికి ఎమ్మెల్యే పద్మావతి రాష్ట్ర నాయకులు కేఎల్ఎన్ ప్రసాద్‌లకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బత్తిని సీతారాములు, అనంతుల రాములు, వత్సవాయి రాములు, బత్తిని నాగరాజు, అమరగాని శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# సీజనల్ వ్యాదుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

## -జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్

**కురవి,అక్టోబర్15,ప్రభాతవార్త:**
సీజనల్ వ్యాదుల పట్ల వైద్యసిబ్బంది అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ అన్నారు. మంగళవారం మండలంలోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్, ఆశ్రమ హైస్కూల్, ప్రాథమిక ఆరోగ్యకేంద్రం, బలపాల గ్రామంని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, అంగన్వాడి కేంద్రం, జిల్లా పరిషత్ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దసరా సెలవులు ముగిసినందున విద్యార్థిని విద్యార్థులు హాస్టళ్లకు తిరిగి వస్తున్న క్రమంలో తరగతి గదులు, హాస్టల్ రూమ్స్, మరుగుదొడ్లు, త్రాగునీరు తదితర అన్ని సౌకర్యాలు సిద్దంగా ఉంచాలని ప్రిన్సిపల్‌ను ఆదేశించారు. ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో సీజనల్ వ్యాదులకు సంబందించిన మందులను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. సాధారణ ప్రసవాలను ప్రోత్సహించి ఔట్‌పెషంట్స్, ఇన్‌పెషంట్స్ వివరాలను సేకరించాలన్నారు. గ్రామస్థాయిలో ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు ఇంటింటి సర్వే నిర్వహించి తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అంగన్వాడి కేంద్రాల ద్వారా గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు, చిన్నపిల్లలకు శ్యామ్, మామ్ వారికి పౌష్టిక ఆహారాన్ని అందించాలని విలేజ్ హెల్త్ ప్రోగ్రాం నిర్వహించి గ్రామాల్లో ఆరోగ్యం,పరిశుభ్రత, పరిరక్షణపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. గ్రామాల ప్రత్యేక అధికారులు ప్రతిరోజు పాఠశాలలు, వసతిగృహాలు తనిఖీలు నిర్వహించి ప్రతిరోజు నివేదికలను సమర్పించాలన్నారు.



# నరేష్‌రెడ్డి మృతి నియోజకవర్గ ప్రజలకు తీరని లోటు

## -రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

**మరిపెడ,అక్టోబర్15,ప్రభాతవార్త:**
స్నేహయూత్ వ్యవస్థాపకులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నూకల నరేష్‌రెడ్డి మృతి డోర్నకల్ నియోజకవర్గ ప్రజలకు తీరని లోటని తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని పురుషోత్తమాయగూడెం లోని ఏరువాక వ్యవసాయక్షేత్రంలో నరేష్‌రెడ్డి దశదినకర్మకు హాజరై వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారి సేవలను కొనియాడారు. నివాళులు అర్పించిన వారిలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే రామచంద్రునాయక్, ఎంపిలు రఘురాంరెడ్డి, బలరాంనాయక్, ఎమ్మెల్యే మురళినాయక్, జిల్లా డిసిసి అధ్యక్షుడు జెన్నారెడ్డి భరత్‌చందర్‌రెడ్డి, ఎమ్మెల్యే హరీష్‌రావు, ఎమ్మెల్సీ సత్యవతిరాథోడ్, మాజీ ఎమ్మెల్యేలు రెడ్యానాయక్, ఎర్రబెల్లి దయాకర్‌రావు, శంకర్‌నాయక్, మాజీ ఎంపి కవిత, రాజకీయ ప్రముఖులు, ముఖ్య నాయకులు, అభిమానులు వంకాయలపాటి రామారావు, శ్రీను, లెనిన్, కార్యకర్తలు ఉన్నారు.



# పత్తి కొనుగోలుకు అన్ని ఏర్పాట్లు చేయాలి....

## -జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

**ప్రభాతవార్త ప్రతినిధి-జయశంకర్ భూపాలపల్లి**
పత్తి కొనుగోలుకు అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధ్జికారుకలన ఆదేశించారు. మంగళవారం ఐడిఓసి కార్యాలయపు కాన్ఫరెన్స్ హాల్లో పత్తి కొనుగోలు ప్రక్రియపై మార్కెటింగ్, సహకార, సిసిఐ, పోలీస్, అగ్నిమాపక, వ్యవసాయ కాటన్ మిల్లుల యజమానులతో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పత్తి కొనుగోలు ఏర్పాట్లకు సంబంధించిన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పత్తి కొనుగోలు సీజన్ ప్రారంభం అవుతున్నదని సిసిఐ ద్వారా కొనుగోలు చేయుటకు అన్ని ఏర్పాట్లు చేయాలని తెలిపారు. నవంబర్ మొదటి వారం నుండి పత్తి కొనుగోలు కేంద్రాలకు వస్తుందని తెలిపారు. జిల్లాలో 93వేల ఎకరాలలో పత్తి సాగు జరిగిందని రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పత్తి కొనుగోలు సజావుగా, సక్రమంగా సాగేందుకు ఏర్పాట్లు చేయాలని అన్నారు. జిల్లాలో ఐదు పత్తి మిల్లులు ఉన్నాయని రైతులు విక్రయాలు చేసేందుకు దగ్గరలో ఉన్న మిల్లులకు ట్యాగింగ్ చేయాలని తెలిపారు. కొనుగోలు చేసిన పత్తి నిల్వ ఉంచేందుకు గోదాములను సిద్దం చేయాలని ఆదేశించారు. ఈ నెల 25వ తేది వరకు పత్తి కొనుగోళ్ళు ప్రారంభించాలని ప్రతి రోజు ఉదయం 09 గంటల నుండి సాయంత్రం 06 గంటల వరకు కొనుగోలు జరపాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ఏర్పాట్లు చేయాలని పేర్కొన్నారు. సీసీఐ ద్వారా మాయిచ్చర్ మిషన్, సీసీ కెమెరాలు, బయోమెట్రిక్ ఏర్పాటు చేయాలన్నారు. ట్రాఫిక్ సమస్య లేకుండా చూడాలని పోలీస్ శాఖకు సూచించారు. పత్తి కొనుగోలు కేంద్రాల్లో స్థానిక పోలీస్ అధికారుల నెంబర్లు, అత్యవసర నంబర్లు ఏర్పాటు చేయాలని తెలిపారు. తూనికలు కొలతలు శాఖ ద్వారా ప్రతి కొనుగోలు కేంద్రాలలో కాంటాలను స్టాంపింగ్ చేయాలని ఆదేశించారు. గోదాములు, మిల్లుల వద్ద అగ్నిమాపక శాఖ ద్వారా అగ్ని ప్రమాదాలు జరుగకుండా పటిష్ఠ చర్యలు చేపట్టాలని అన్నారు. కొటల్లి యాప్‌ను రైతులు డౌన్లోడ్ చేసుకోవాలని, రైతు ఖాతాలలో డబ్బులు జమ ఈ యాప్ ద్వారా తెలుసుకోవచ్చని పేర్కొన్నారు. మద్దతు ధర 7521 రూపాయలుగా ప్రకటించినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. యాప్ గురించి వ్యవసాయ శాఖ అధికారులు పంచాయతీ కార్యదర్శులు ద్వారా గ్రామ స్థాయిలో రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా మర్కెటింగ్ అధికారి కనక శేఖర్, అదనప్జు ఎస్పీ బోనాల కిషన్, మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ సందాన్, సహకార అధికారి వాల్యా నాయక్, తూనికలు కొలతలు శాఖ అధికారి శ్రీలత పాల్గొన్నారు.



# ముదిరాజ్‌లను బిసి డి నుండి బిసి ఏలో చేర్చాలి

## -శాసనమండలి డిప్యూటి చైర్మన్ బండా ప్రకాష్

**మరిపెడ,అక్టోబర్15,ప్రభాతవార్త:**
రాష్ట్రంలోని ముదిరాజ్‌లను బిసి డి నుండి బిసి ఏకు మార్చాలని శాసనమండలి డిప్యూటి చైర్మన్ బండా ప్రకాష్ అన్నారు. మంగళవారం స్థానిక విశ్రాంతి భవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు



మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం బిసి కుల గణన మొదలు పెట్టినందున రాష్ట్రంలోని ముదిరాజ్‌లందరు తప్పకుండా తమపేర్లను విదిగా నమోదు చేసుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బిసి గణన చేయడం సహసోపేత నిర్ణయమని దీన్ని స్వాగతిస్తున్నట్లు తెలిపారు. జనాభా ప్రాతిపదికన పదవులు లేకుండా రోజురోజుకు అట్టడుగు స్థాయికి పడిపోతున్నారని వారు అన్నారు. అట్టడుగున ఉన్న, వెనుకబడిన వర్గాలను ముందుకు తీసుకోవాడానికి బిసి కుల గణన ఉపయోగపడుతుందని అన్నారు. ముదిరాజ్‌లో బిసి డిలో ఉండడం వలన విద్యా, ఉద్యోగాలకు నోచుకోలేకపోతున్నారని అన్నారు. ఈ సమావేశంలో ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గొడుగు శ్రీనివాస్, రమేష్, రాంభద్రం, పెద్ది సైదులు, బయ్య ఉపేందర్, రాములు, ఆంజనేయులు, జిల్లాయూత్ ఉపాధ్యక్షులు రమేష్, కేశవ్, వెంకన్న, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.


# ప్రశాంతంగా ముగిసిన ఉపాధ్యాయ కౌన్సిలింగ్

## - కౌన్సిలింగ్ తీరునుపరిశీలించిన అదనపు కలెక్టర్

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**
జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉపాధ్యాయుల కౌన్సిలింగ్ మంగళవారం ప్రశాంతంగా ముగిసింది. 2024డీఎస్సీ ద్వారా



నియామకమైన ఉపాధ్యాయులకు విద్యాశాఖ ఆధ్వర్యంలో జనగామ కలెక్టరేట్‌లో నిర్వహించిన కౌన్సిలింగ్‌ను మంగళవారం అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ జిల్లా విద్యాశాఖ అధికారితో కలిసి పరిశీలించారు. కొత్తగా ఎంపికైన ఉపాధ్యాయులకు అదనపు కలెక్టర్ అభినందనలు తెలిపారు. కౌన్సిలింగ్ అనంతరం జిల్లా వ్యాప్తంగా 197మంది ఉపాధ్యాయులకు జాయినింగ్ ఆర్డర్స్ అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి కె.రాము, ఉపవిద్యాశాఖ అధికారి శ్రీధర్, విద్యాశాఖ అధికారులు శ్రీనివాస్, గౌసియాబేగం, రామరాజు, ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం సదస్సును జయప్రదం చేయండి

..జిల్లా అధ్యక్షులు వెంకన్న

**చండూరు,15అక్టోబర్,ప్రభాతవార్త:** ఈ నెల 18న బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో కెజి కెఎస్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 10 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం పదేండ్ల పేరుతో నిర్వహిస్తున్న రాష్ట్ర సదస్సుకు నల్లగొండ జిల్లా కల్లు గీత కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షులు కొండ వెంకన్న పిలుపు నిచ్చారు. మంగళవారం మండల కేంద్రంలో సంఘం 67వ వార్షికోత్సవాలను జయప్రదం చేయాలని కోరుతూ కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రం ఏర్పడి 10 సంవత్సరాలు పూర్తవుతున్నా, ప్రభుత్వాలు మారినా కల్లుగీత కార్మికుల సమస్యలు పరిష్కరించలేకపోయారని ఆవేధన వ్యక్తంచేశారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం కల్లుగీత కార్మిక సంక్షేమానికి అధిక నిధులు కేటాయించాలని కోరారు., వృత్తిరక్షణ, గీత కార్మికుల యువత ఉపాధి అవకాశాల మెరుగుకోసం చర్యలుతీసుకోవాలని, కార్మికులకు బీమా పథకం, సబ్సిడీ రుణం, ఎక్స్ గ్రేషియా తదితర 18 డిమాండ్‌లతో రాష్ట్ర సదస్సు నిర్వహిస్తున్నామని జిల్లానుండి



అధిక సంఖ్యలో గీత కార్మికులు పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా సహాయ కార్యదర్శి జెర్రిపోతుల ధనుంజయ, కెవిపిఎస్ జిల్లా నాయకులు రవీందర్, కల్లుగీత కార్మిక సంఘం మండల అధ్యక్షులు చెనగోని కిరణ్, బొమ్మరగోని కిరణ్, ఖమ్మంపాటి యాదయ్య, బొమ్మరగోని కృష్ణయ్య, భిక్షం, చెనగోని పెంటయ్య, బోయపల్లి రోశయ్య, అంజయ్య, శ్రీను, వెంకటేశం, తదితరులు పాల్గొన్నారు.

# పోలీసుల వైఖరిపై సీపీకి లేఖ రాసిన మాజీ ఎమ్మెల్యే పెద్ది

*నర్సంపేట, అక్టోబర్ 15, ప్రభాతవార్త*

నర్సంపేట నియోజకవర్గంలో పోలీసుల వైఖరితో సామాన్య ప్రజలు పడుతున్న ఇబ్బందులను వివరిస్తూ, తగు చర్యలు తీసుకోవాలని సీపీకి బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నేత, మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి లేఖను రాసారు. ఈ లేఖ ద్వారా ఆయన మాట్లాడుతూ నర్సంపేట నియోకవర్గంలోని పోలీసు స్టేషన్లలో సామాన్య ప్రజలు నేరుగా తమ ఫిర్యాదులు చేసే పరిస్థితి నేడు లేదు. గత కొన్ని నెలలుగా పోలీసుల యొక్క మాటతీరు, వ్యవహారశైలి ప్రజలను అవమానపరిచే విధంగా కించపరిచేవిధంగా ఉంది. ప్రతి పిటీషన్ వెనక ఏ పార్టీ వారు ఉన్నారనే కోణంలోనే పోలీసుల ఫిర్యాదులు స్వీకరిస్తున్నారు. అధికార పార్టీ తరుపున వచ్చే పిటీషన్లకు మర్యాదగా ప్రవర్తించడం, బీఆర్ఎస్, ఇతర పార్టీ వారి ఫిర్యాధులైతే అమర్యాదగా ప్రవర్తించడం అనేక సంఘటనలను గత కొద్ది రోజులుగా జరుగుతున్నాయి. అధికార పార్టీలో కుమ్మక్కై, ఫిర్యాదులు చేపించటం, దాని పరిష్కారం పేరుతో వసూళ్లకు పాల్పడటం విచ్చవిడిగా జరుగుతుంది. కొన్ని పోలీస్టేషన్లలో పోలీసు అధికారులు పిటీషన్‌దారున్ని నీధి ఏ పార్టీ అని ప్రశ్నిస్తున్నారు. ఫిర్యాదుదారుడు ప్రతిపక్ష పార్టీ వ్యక్తి అయితే అధికా పార్టీ ఫిర్యాదు రాకముందే పిటీషనర్ కు వ్యతిరేఖమైన మాటలు, చర్యలు తీసుకుంటున్నారు. ఇటీవల కాలంలో జరిగిన అనేక సంఘటనల్లో పోలీసుల వైఫల్యం అధికార పార్టీ వారి మాటలకు ప్రభావితం అవుతూ వారికి దాసోహం అయి పని చేస్తున్నారు తప్ప ప్రజల కోణంలో పోలీసులు పనిచేయడం లేదన్నారు. గత కొన్ని నెలలుగా జరుగుతున్న తతంగం పదుల సంఖ్యల్లో కేసుల్లో పోలీసులు వ్యవహారించిన తీరు తెన్నులు, ఇతర అక్రమాలపై అన్ని రకాలతో కూడిన ఆధారాలను తమకు అందచేయడానికి సిద్ధంగా ఉన్నాము. దీనిపై ప్రత్యేక ఇంటిలిజెన్స్, ఎస్బీ ఎలా రిపోర్ట్ చేస్తున్నారో తెలియదు. డివిజన్‌లో జరిగిన అనేక సంఘటన పట్ల ఉన్నత స్థాయి అధికారితో విచారణ చేపడితే అన్ని రకాల ఆధారాలు పోలీస్ అధికారులు అందజేయడం జరుగుతుంది. పదేండ్లు తాము అధికారంలో ఉన్నాము. పరిపాలన సాగించాము. ఎక్కడా కక్షపూరిత రాజకీయాలు, రాజకీయ విద్వేషాలు, అరాచకాలకు తాము పాల్పడలేదు. ఎక్కడ జరిగిన దాఖలాలు లేవు. శాంతి యుతమైన నర్సంపేట ప్రాంతం నేడు అశాంతి వైపు నడిపే కుట్ర చేస్తున్నది. ఎన్నిక కాబడిన ప్రజా ప్రతినిధులే. కుట్రలు చేస్తే ప్రజలు పోలీసుల వద్దకు వస్తారు. అలాంటి



పోలీసులే ఈ రకంగా ప్రజలకు వ్యతిరేకంగా ప్రవర్తిస్తే ఎవరికి చెప్పుకోవాలి. శాంతి భద్రతల వైఫల్యానికి కొన్ని ఉదాహరణలు సైతం మీ ముందు ఉంచుతాము. చెన్నారావుపేట పోలీస్ స్టేషన్‌లో ఇప్పటి వరకు నలుగురు ఎస్‌హెచ్‌వో మాదారు. నర్సంపేట పోటీస్ స్టేషన్‌లో జరుగుతున్న వసూళ్ల దందా తతంగం, అరాచకాలు ప్రజాప్రతినిధులను అగౌరవ పర్చటం, కబ్జాలకు పోలీసులే నిలబడి హద్దులు ఏర్పాటు చేయించడం లాంటి ఘటనలు వాటి ఆధారాలు ఉన్నాయి. అనేక దందాలలో పోలీసులు ప్రత్యక్షంగానే పొల్గొంటుండటం బహిరంగ రహస్యం. నియోజకవర్గంలో ఎవరిని అడిగినా బహిరంగ రహస్యం... నియోజకవర్గంలో ఎవరిని అడిగినా ఈ విషయాన్ని తేటతెల్లం చేస్తారు. నర్సంపేట పోలీస్ స్టేషన్‌లో ఇప్పటికే 8మంది ఎస్ఐలు మారారు. దుగ్గొండి సర్కిల్‌లో 10 నెలల్లో 3మంది సిఐలు మారటం జరిగింది. దీన్ని బట్టి శాంతి భద్రతలు ఏ స్థాయిలో విఫలం చెందాయో అర్థం చేసుకోవచ్చు. దీనికి బాధ్యులు ఎవరనేది విచారణ జరపాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ ఘటనలకు సంబంధించిన అన్ని ఆధారాలను గత మూడు నెలలుగా మా మండల నాయకుల ద్వారా సేకరించడం జరిగింది. ప్రశాంతంగా ఉన్న నర్సంపేట నియోజకవర్గంలో హింస కక్ష పూర్తి రాజకీయాలకు వేదిక చేయడం హేయమైన చర్య. పోలీసులు ఈ అక్రమాలకు అండగా నిలబడటం మంచిది కాదు. ఈ అంశంపై సమీక్ష నిర్వహించి, ఉన్నత స్థాయి విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. మెడికల్ కళాశాల వ్యవస్థాపకునిగా నర్సంపేటలో నిర్మించిన మెడికల్ కళాశాల ప్రారంభోత్సవానికి స్వయంగా ముఖ్యమంత్రిని, మంత్రులను నేను లేఖ ద్వారా ఆహ్వానిస్తే నన్ను హౌస్ అరెస్ట్ చేయడంతో పాటు మా మండల నాయకత్వాన్ని జిల్లాలో వివిధ పోలీస్టేషన్లలో నిర్భందించడం పోలీస్ దుశ్చర్యంగా బావిస్తున్నామన్నారు.

# ఎల్కతుర్తిలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన అడిషనల్ కలెక్టర్

*ప్రభాతవార్త ఎల్కతుర్తి:*

మండల కేంద్రంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అడిషనల్ కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను స్థానిక వ్యవసాయ మార్కెట్ ఐకెపి సెంటర్ ద్వారా ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని వారన్నారు. సన్న రకాల వడ్లకు రూ.500 బోనస్ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందని, రైతుల వద్ద నుంచి కొనుగోలు చేసిన వడ్లకు 48 గంటల్లోనే డబ్బులు వారి ఖాతాలో జమ చేయడం జరుగుతుందని అన్నారు. ప్రతి ఒక్క రైతు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఐకేపీ సెంటర్ ద్వారానే కొనుగోలు చేయాలని, దళారులను నమ్మి రైతులు మోసపోవద్దని ఈ సందర్భంగా వారు అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ ఏ.వెంకట్ రెడ్డి, డిఆర్‌డిఓ నాగ పద్మజ, డిఎస్ఓ ఉమారాణి, ఎమ్మార్వో జగత్ సింగ్, డిపిఎం ప్రకాష్, డిటిపిఎఫ్ రమేష్, ఏవో రాజ్‌కుమార్, ఏఈపీఎం రవీందర్, సీసీ రవీందర్, దివ్య తేజ, గ్రామైక్య సంఘం అధ్యక్షురాలు భవాని, సీఏ కోమలతో పాటు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షురాలు ఇంద్రసేనారెడ్డి, శనిగరం వెంకటేష్, గోలి రాజేశ్వరరావు, సాహూ, పాక రమేష్, నవీన్ కుమార్, సంఘ సభ్యులు, నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.






# ఫీల్డ్ అసిస్టెంట్ బిచ్చ నాయక్ కుటుంబాన్ని పరామర్శించిన అల్వాల్‌రెడ్డి

..ఆర్థిక సహాయం అందజేత



**మర్రిగూడ,15అక్టోబర్,ప్రభాతవార్త:** దసరా పండుగ రోజు రోడ్డు ప్రమాదంలో మరణించిన కొండూరు ఫీల్డ్ అసిస్టెంట్ జరుపుల బిచ్య నాయక్ కుటుంబ సభ్యులను మంగళవారం కొడాల అల్వాల్‌రెడ్డి పరామర్శించి, 10వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సైదులు, ఈద కృష్ణ, ప్రదీప్‌రెడ్డి, శ్రీశైలం, సురేష్, కొండల్, మంగ్త ,బాలు, పరమేష్, తదితరులు పాల్గొన్నారు.

# అగంతకులపై చర్యలు తీసుకోవాలి

*నాంపల్లి,15అక్టోబర్,ప్రభాతవార్త:*



మండల కేంద్రంలోని జెడ్పీహెచ్‌ఎస్‌లో ఉన్న సిసి కెమెరాలు, వాటర్ ట్యాంకుల నల్లాలను గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేసినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.అజయ్‌కుమార్ తెలిపారు. ఈ ఘటనకు పాల్పడిన దుండగులపై చర్యలు తీసుకోవాలని మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఆయన ఫిర్యాదు చేశారు. దసరా పండుగ సందర్భంగా విద్యార్థులకు సెలవులు ఇవ్వడంతో పాఠశాలలో ఎవరూ లేకపోవడంతో పాఠశాలలో విద్యార్థుల కొరకు ఏర్పాటు చేసిన ట్యాంకుల వద్ద ఉన్న కుళాయిలను ధ్వంసం చేయడమేకాకుండా రక్షణ కొరకు ఏర్పాటు చేసిన సిసి కెమెరాలను అపహరించారని ప్రధానోపాధ్యాయులు తెలిపారు. పాఠశాలలో విలువైన సామాగ్రి, రికార్డులు ఉన్నాయని వాటికి రక్షణ కల్పించాలని, ఈ దుశ్చర్యకు పాల్పడినవారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఉపాధ్యాయులు ఉన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికలకు ఓటరు నమోదు చేసుకోవాలి

*నల్లబెల్లి, అక్టోబర్ 15, ప్రభాతవార్త*

వరంగల్, నల్గొండ, ఖమ్మం ఉపాధ్యాయ నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికలకు ప్రతి ఉపాధ్యాయుడు ఓటరు నమోదు చేసుకోవాలని పిఆర్‌టియు నల్లబెల్లి మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు నకిరెడ్డి మహేందర్, ఉడుత రాజేందర్‌లు కోరారు. మండలంలోని నారక్కపేటతో పాటు పలు గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లోని ఉపాధ్యాయులకు సభ్యత్వ నమోదు పత్రాలను వారు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వచ్చే నెల 6వ తేది లోపు మూడు సంవత్సరాల ఉన్నత పాఠశాలల్లో బోధన చేసిన ఉపాధ్యాయులు ఓటరు నమోదు కార్యక్రమంలో ఓటు నమోదు చేసుకోవాలని రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో విద్యా, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి నిరంతరం శ్రమిస్తున్న పిఆర్‌టియు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎమ్మెల్సీ అభ్యర్థి పింగిళి శ్రీపాల్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వారు ఉపాధ్యాయులను కోరారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేటెడ్ అధ్యక్షుడు జీ.చంద్రశేఖర్, సీహెచ్ తిరుపతిరెడ్డి, ఎస్.సతీష్‌కుమార్, ఎల్.ఈశ్వరయ్య, ఉపాధ్యక్షులు కే.వెంక టరామ్, నర్సయ్య, కార్యదర్శి ఎం.బిక్షపతి, జీ.సతీష్, జిల్లా అసోసి యేటెడ్ అధ్యక్షుడు అన్న మహేందర్, కందకట్ల నాగరాజు, మండల బాధ్యులు బి.కృష్ణ, కే.వినోద పాల్గొన్నారు.

# విద్యార్థులు అబ్దుల్ కలాంను ఆదర్శంగా తీసుకోవాలి

*నకిరేకల్ 15 ప్రభాతవార్త*

లక్ష్య సాధనకు పేదరికం అడ్డుకాదని సంకల్పం బలం ఉంటే దేశ అత్యున్నత పదవిని సైతం అధిష్టించవచ్చని ఇందుకు మాజీ రాష్ట్రపతి, భారత రత్న డా.ఏపిజె అబ్దుల్ కలాం జీవితమే ఉదాహరణ అని ప్రభుత్వ డిగ్రీ కళాశాల నకిరేకల్ ప్రధానాచార్యులు డా.బెల్లి యాదయ్య అన్నారు. మంగళవారం ప్రపంచ విద్యార్థి దినోత్సవం మరియు అబ్దుల్ కలాం జయంతిని పురస్కరించుకోని కళాశాల ఐక్యూఏసి విభాగం ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమానికి అధ్యక్షత వహించి డా.బెల్లి యాదయ్య మాట్లాడారు. ఆచార్యుడిగా, శాస్త్రవేత్తగా, రాష్ట్రపతిగా అబ్దుల్ కలాం విద్యార్థుల ఎదుగుదలే లక్ష్యం చేసుకున్నాడని విద్యార్థుల మేధాసంపత్తిని దేశం ఎదుర్కోంటున్న సమస్యలన్నిటికి పరిష్కారం చూపగలదని భావించాడని ప్రధానాచార్యులు అబ్దుల్ కలాం భావుకతను విద్యార్థులకు గుర్తు చేశారు. తను జీవించిన కాలంలో లౌకికవాద రాజకీయ వేత్తగా, వైజ్ఞానిక మూర్తిగా, వ్యక్తి వికాస గ్రంథం రచయితగా అబ్దుల్ కలాం ప్రపంచం చేత గుర్తింపబడడం వల్లనే ఆయన జన్మదినాన్ని ఐక్యరాజ్య సమితి విద్యార్థి దినోత్సవంగా పాటిస్తుందని కలాంను స్ఫూర్తిగా తీసుకోని చదువును కొనసాగిస్తామని విద్యార్థులు తమ



స్పందనలో తెలిపారు. సభా కార్యక్రమానికి ఐక్యూఏసి విభాగం కన్వీనర్ అసిస్టెంట్ ప్రొఫెసర్ శ్రీనివాసచారి అనుసంధాన కర్తగా వ్యవహరించగా అధ్యాపకులు నాగు, ప్రవీణ్‌రెడ్డి, శ్రీనివాస్, హరిత, శంకర్, నర్సింహచారి, శివశంకర్, శ్రీను, ఉపేందర్, సతీష్, కార్యాలయ సిబ్బంది వెంకన్న, సయ్యద్, సుదర్శన్, కార్తిక్, విద్యార్థులు పాల్గొన్నారు. అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాల వేయడంతో ప్రారంభమైన కార్యక్రమం ఉత్తమ ప్రసంగాలు చేసిన శ్రీకర్, భావనలకు బహుమతి ప్రధానంతో ముగిసింది.

## గాలికుంటు వ్యాధి టీకాలను వేయించాలి

*నార్కట్‌పల్లి, అక్టోబర్ 15 ప్రభాతవార్త*



మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ఆవులు గేదెలు ఉన్న ప్రతి లబ్ధిదారుడు పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశులకు అందిస్తున్న గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను వేయించి తమ పశువుల సంరక్షణకు ఏర్పాటు చేసిన కార్యక్రమాన్ని సద్వినియోగపరుచుకోవాలని మండల పశువైద్య అధికారి డా॥అంబోతు రవి నాయక్ , అమ్మనబోలు పశువైద్య అధికారి భార్గవ సంతోష్‌లు అన్నారు.మంగళవారం గాలికుటం వ్యాధి నివారణ టీకాల పంపిణీ కార్యక్రమంలో భాగంగా మండలంలోని తొండల్‌వాయి, అమ్మనబోలు, నార్కట్‌పల్లి గ్రామాలలో ఆవులు, గేదెలకు టీకాలను ఇచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యాధి నివారణకు గాను మండలంలోని మొత్తం మూడు పశువైద్య బృందాలను అన్ని గ్రామాలలోని ఆవులు, గేదెలకు అందించడానికి ఈ నెల 15 నుండి నవంబర్ 14 వరకు నిర్వహించనున్న కార్యక్రమాన్ని ప్రతి లబ్ధిదారుడు సద్వినియోగపరుచుకోవాలని కోరారు.కార్యక్రమంలో విఎల్ఓ యాదయ్య, విఏ దుర్గ భవాని, అనిత, ఓఎస్ రియాజ్, గోపాలమిత్రలు రమేష్, వెంకన్న, మైత్రి, అంజి, నరేష్, బేఫ్,సైదులు , రైతులు దయాకర్, యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

## యాజమాన్యులు సహేతుకంగా స్పందించాలి

*నార్కట్‌పల్లి, అక్టోబర్ 15 ప్రభాతవార్త*



విద్యార్థుల భవిష్యత్తును ముఖ్యంగా పేద మరియు బలహీన వార్గల విద్యార్థుల విద్యకు కేంద్రంగా భాసిల్లుతున్న గ్రామీణ విశ్వ విద్యాలయమైన ఎంజియు విద్యార్థులను దృష్టిలో ఉంచుకుని విశ్వ విద్యాలయం పరిధిలోని ప్రైవేట్ డిగ్రీ మరియు పిజి కళాశాలల యాజ మాన్యాలు సహేతుకంగా స్పందించి ఆయా యాజమాన్యాలు పిలుపునిచ్చిన నిరవధిక బంద్‌పై సంయమనం పాటించాలని వమాత్మాగాంధి విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ఆచార్య అలువాల రవి కోరారు.ఫీజు రియంబర్స్‌మెంట్ బకాయిల ఆలస్యాన్ని పేర్కొంటూ వివిధ యాజమాన్యాలు నిరవధిక బంద్‌కు పిలుపునిచ్చిన దృష్ట్యా ఆయన స్పందిస్తూ విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో కళాశాలల కృషిని గుర్తు చేస్తూ మున్ముందు రాష్ట్రానికి ఆదర్శంగా నిలవాలని, సమస్య పరిష్కారానికి ప్రభుత్వంతో సంప్రదింపులు జరుపుతూ విద్యాబోధనలకు ఆలంకాలు కలుగకుండా ముందుకు సాగాలని కోరారు.అన్నింటికన్నా ముఖ్యం విద్యార్థుల భవిష్యత్తు అని , దీనికే ప్రాధన్యత వహిస్తూ యాజమాన్యాలు సంయమనంతో వ్యవహరించాలని కోరారు.

## 47 రోజులుగా బాటసారుల ఆకలిని తీరుస్తూ...

*నార్కట్‌పల్లి, అక్టోబర్ 15 ప్రభాతవార్త*



ఆనాధలకు, నిరు పేదలకు, బాటసారులకు ఆకలి తీర్చాలనే సంకల్పంతో ప్రారం భించిన పట్టణ కేంద్రానికి చెందిన మనం స్వచ్ఛంద జేవా సంస్థ గత 47 రోజులుగా ప్రతిరోజు మధ్యాహ్నం బాట సారుల, నిరుపేదల ఆకలిని తమ సొంత నిధులు, దాతల సహకారంతో తీరుస్తూ అందరి మన్నలను పొందుతుంది.మంగళవారం చిట్యాల రవిచంద్ర-ఉషల కుమార్తె చిట్యాల చైత్రిక పుట్టినరోజు సందర్భంగా 100 మంది నిరుపేదలకు నిస్సహాయులకు బాటసారులకు అన్నదానం చేశారు.ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారాన్ని అందించి ఈ కార్యాన్ని ముందుకు తీసుకువెళ్ళడంలో పాలుంచుకోవాలని సంస్థ నిర్వాహకులు దైద నాగరాజు కోరారు.దాతలకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఐకెపి కేంద్రాలను ప్రారంభించాలి - సిపిఐ(ఎం)

*నార్కట్‌పల్లి, అక్టోబర్ 15 ప్రభాతవార్త*




అక్టోబర్ మొదటి వారంలోనే ఐకెపి కేంద్రాలను ఏర్పాటు చేసి రైతులనుండి వడ్లు కొంటామన్న రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటి వరకు ఆయా కేంద్రాలను ప్రారంభించలేదని, వర్షాలు వచ్చే అవకాశం ఉన్నందున సత్వరమే ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని డిమాండ్ చేశారు సిపిఐ(ఎం) మండల కార్యదర్శి చెరుకు పెద్దులు మరియు పార్టీ సభ్యులు.మంగళవారం మడంలంలోని యల్లారెడ్డిగూడెం గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ రైతుల ఖాతాలలో దసరా రోజు 500 రూపాయలు జమ చేస్తామని చెప్పి చేయకపోవడం రైతుల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణికి నిదర్శనం అని ఆరోపించారు.వానా కాలం పూర్తయి యాసంగి ప్రారంభమవుతున్నా ఇంతరవకు రైతు భరోసా ఇవ్వలేదని, రైతులు ప్రైవేటు ఫైనాన్స్‌లలో అప్పులు తెచ్చుకుని ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వం స్పందించి వెంటనే ఆదుకోవాలని కోరారు.కార్యక్రమంలో ఆ పార్టీ మండల కమిటి సభ్యులు కల్లూరి యాదగిరి, దండు రవి, శాఖ కార్యదర్శి దండు నాగరాజు, బొల్లెద్దు సైదులు, దండు శ్రీను తదితరులు పాల్గొన్నారు.




## అబ్దుల్ కలాం సేవలు చిరస్మరణీయం

*చిట్యాల రూరల్, అక్టోబర్ 15, ప్రభాతవార్త :*



చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామంలోని వివేకానంద విద్యానికేతన్ పాఠశాలలో భారత మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అబ్దుల్ కలాం చిత్రపటానికి ఆ పాఠశాల హెచ్ఎం దోర్నాల శివ పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. మారుమూల గ్రామంలో జన్మించి, శాస్త్రవేత్తగా, దేశ ప్రథమ పౌరుడి స్థాయికి ఆయన ఎదిగిన తీరును విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మర్రి రామలింగం, రమ, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటరు నమోదు పత్రాల అందజేత

*చిట్యాల రూరల్, అక్టోబర్ 15, ప్రభాతవార్త :*



నల్లగొండ - ఖమ్మం - వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా చిట్యాల మండలం ఏపూరు గ్రామంలో జడ్పీ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులకు ఓటరు నమోదు పత్రాలను పీఆర్టియూ టిఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు కందాల చంద్రారెడ్డి మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులంతా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు వేసేందుకుగాను ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించారు. త్వరలో జరగబోయే ఎన్నికల్లో ఉపాధ్యాయులంతా తమ ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకొని ఉపాధ్యాయ ఎమ్మెల్సీని ఎన్నుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు జడల వెంకన్న , జిల్లా ఉపాధ్యక్షుడు ఎండి వాహిద్, హెచ్ఎం కైసర్, సబీహా, కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి, బుర్రి గోపాల్ రెడ్డి, లింగా నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## కిరాయి చెల్లించలేదని గురుకులానికి తాళం

*చెన్నారావుపేట, అక్టోబర్ 15, ప్రభాతవార్త*

తమకు రావాల్సిన కిరాయి చెల్లించలేదని గురుకులానికి తాళం వేసిన సంఘటన మండల కేంద్రం చెన్నారావుపేటలో మంగళవారం నెలకొంది. దుగ్గొండి మండలానికి సంబందించిన సాంఘీక సంక్షేమ బాలికల సంక్షేమ గురుకులం చెన్నారావుపేటలోని స్థానిక సిద్దార్థ గురుకుల విద్యాలయం ఆవరణ సమీపంలో ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో భవనం యజమాని కంది గోపాల్‌రెడ్డి ఉదయం గురుకులానికి తాళం వేశాడన్నారు. తమకు 18 నెలలుగా కిరాయి డబ్బులు ఇవ్వలేదన్నారు. ఎప్పుడు అడిగినా రేపు మాపు అంటున్నారు తప్పా కిరాయి డబ్బులు ఇవ్వడం లేదంటున్నారు. దీంతో గురుకులానికి వచ్చిన విద్యార్థులు ఉపాధ్యాయులు తాళం వేసి ఉండటంతో బయటే ఉండిపోయారు. కాగా అక్కడికి చేరుకున్న ప్రిన్సిపాల్ జయలక్ష్మి ఉన్నతాధికారులతో మాట్లాడి పది రోజుల్లో కిరాయి డబ్బులు చెల్లిస్తామని చెప్పడంతో తాళం తీశారు. దీంతో విద్యార్థులు గురుకులంలోకి వెళ్లారు.

# మున్సిపాలిటీలో ఇందిరమ్మ వార్డు కమిటీల ఏర్పాటు

## -ప్రతి వార్డు కమిటిలో ఏడుగురు సభ్యులు

మిర్యాలగూడ, అక్టోబర్ 15 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల అన్ని మున్సిపాలిటీలు, గ్రామపంచాయతీలలో ఇందిరమ్మ కమిటిలను ఈనెల 15 వరకు ఏర్పాటు చేయాలని నిర్ణయించినసేపధ్యంలో మంగవారం ఇందిరమ్మ కమిటీల ఏర్పాటు గడువు ముగిస్తుండడంతో మిర్యాలగూడ మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ అధ్యక్షతన స్థానికమున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ ఎండి యూసుఫ్‌తో పాటు వార్డు కౌన్సిలర్లు, వార్డు అధికారులతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఇందిరమ్మ వార్డు కమిటిలపై ప్రత్యేకంగా చర్చించి వార్డు ఆఫీసర్లకు, కౌన్సిలర్లకు ప్రత్యేక ఫారం అందజేశారు. ప్రతి కమిటీలో అయా వార్డు కౌన్సిలర్ చైర్మన్‌గా, వార్డు ఆఫీసర్ కన్వీనర్‌గా, సమభావన సంఘం సభ్యులు ఇద్దరూ, ఎస్సీ, ఎస్టిల వర్గాల నుండి ఒకరికి, వెనుకబడిన వర్గాల(బిసి) నుండి ఒకరికి జనరల్(ఓసి)నుంచి ఒకరికి కమిటీలో సభ్యులుగా నియామకం చేయాల్సి ఉండగా ప్రతి వార్డులో ఏడుగురు సభ్యులతో కమిటీలను నియమించారు.




మిర్యాలగూడ మున్సిపాలిటీలోని 48వార్డుల్లో ఇందిరమ్మ కమిటీల ద్వారా 336 మంది సభ్యులతో మిర్యాలగూడ మున్సిపాలిటీలో ఇందిరమ్మ కమిటీల ఏర్పాటు పూర్తయింది. కమిటి విధి విధానాలుఖరారు కాకపోవడంతో ఇందిరమ్మ కమిటీల పని విధానం పాటించాల్సిన నిబంధనలు తెలియాల్సి ఉంది.

# పొట్టిమర్రి వాగు వద్ద పడిన గండి

## -వెంటనే స్పందించిన బుడిగ పెంటయ్య బృందం

### -గంట సేపట్లో గండిని పూడ్చటంతో యధావిధిగా రాకపోకలు

రాజాపేట,అక్టోబర్ 15 ప్రభాతవార్త :



రాజాపేట మండలం పొట్టిమర్రి వాగు వద్ద గండి ఏర్పడటంతో మంగళవారం మధ్యాహ్నం గంట పాటు రాకపోకలకు ఇబ్బంది అయింది. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుడిగ పెంటయ్య, నాయకులు బల్ల యాదేష్, అనుచర బృందం హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకున్నారు. ఈ విషయం తెలుసుకన్న ఎస్ఐ నాగుల ఉపేందర్ యాదవ్ ఆధ్వర్యంలో ద్విచక్ర వాహనదారులు తప్ప మిగతా ప్రయాణికులు ఆర్టీసీ బస్సులను వేరే మార్గం గుండా డైవర్షన్ చేశారు. నమిల క్రాస్ రోడ్డు వద్ద పొట్టిమర్రి చౌరస్తా వద్ద బారికేడ్లు ఏర్పాటు చేసి తగు జాగ్రత్తలు తీసుకున్నారు. వాగు వద్ద పడిన గుంతను పూడ్చేందుకు అవసరమైన జెసిబి ట్రాక్టర్, మట్టి బండరాళ్లను పెంటయ్య గౌడ్ బృందం తెప్పించారు. సొంత ఖర్చులతో గండిని పూడ్చారు. సోషల్ మీడియా ద్వారా గుంత పడిన విషయాన్ని మండల ప్రజలకు ఆ రోడ్డు మార్గాన వచ్చే ప్రయాణికులకు ఫోటోల ద్వారా సమాచారం ఇచ్చి, తిరిగి గుంత పూడ్చిన విషయాన్ని కూడా సోషల్ మీడియా ద్వారా తెలియజేసి ప్రజలకు, ప్రయాణికులకు ఇబ్బందులు కలగకుండా చూశారు. మధ్యాహ్నం రెండు గంటల నుండి మూడు గంటల వరకు గంట పాటు ప్రయాణం ఆ మార్గాన ఇబ్బందికరంగా మారింది. గంట సమయంలోనే స్వంత ఖర్చులతో గండిని పూడ్చిన సందర్భంగా పెంటయ్య గౌడ్ బృందాన్ని ప్రజలు, ప్రయాణికులు ప్రత్యేకంగా అభినందించి కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఆదేశాలతో కాల్వ కోసం కదిలిన రైతు బృందం

### -అవసరమైతే సొంత నిధులతో కాల్వ పనులు పూర్తి చేస్తానని ఎమ్మెల్యే హామీ

### -రైతు సమన్వయ సమితి అధ్యక్షులు గౌటె లక్ష్మణ్ ఆధ్వర్యంలో పరిశీలన

రాజాపేట, అక్టోబర్ 15 ప్రభాతవార్త :

రాజాపేట మండలానికి 15వ ప్యాకేజీ ద్వారా సాగునీరు అందించే కాల్వలను మూడు నెలల్లో పూర్తి చేయిస్తానని, అవసరమైతే సొంత నిధులు వెచ్చించనున్నట్లు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య చెప్పడంతో పాటు కాల్వలను పరిశీలన కోసం ఐబీ అధికారులను మంగళవారం పంపించారు. కాళేశ్వరం ప్రాజెక్టు 15వ ప్యాకేజీ ద్వారా రాజాపేట మండలానికి ఆలేరు నియోజకవర్గంలోని పలు గ్రామాలకు సాగు నీరు అందించే కాల్వల నిర్వహణ కోసం మంగళవారం రైతాంగం ప్రత్యేక బృందంగా ఏర్పాడి పరిశీలన చేశారు. ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య 15వ ప్యాకేజీ పరిశీలన చేసేందుకు రైతాంగం వెళ్లాలని గౌటె లక్ష్మణ్ ద్వారా తెలియజేయడంతో రాజాపేట మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు గౌటె లక్ష్మణ్ ఆధ్వర్యంలో రాజాపేట, పుట్టగూడెం, పాముకుంట, కుర్రారం, నర్సాపురం తదితర గ్రామాల రైతులు 15వ ప్యాకేజీ కాల్వ ఏర్పాటు కోసం సుమారు ఐదు గంటల పాటు కాలినడకన వెళ్లి పరిశీలించారు. జగదేవపూర్ నుండి మదన దుర్గమ్మ వెనుక భాగం ద్వారా 11 కిలో మీటర్లు కాల్వ నిర్మాణం జరగాల్సి ఉండగా కొన్నిచోట్ల కిలోమీటర్ పాటు కాల్వను తవ్వి వదిలేశారు. సంబంధిత ఐ.బి.డి.ఏఈ రూప్ల నాయక్ ఆధ్వర్యంలో ముగ్గురు ఏఈలు, పలువురు సబ్ ఇంజనీర్ల బృందం రైతాంగం వెంట 15వ ప్యాకేజీ కాల్వ పరిశీలన చేశారు. పూర్తి పది కిలోమీటర్లు కాలువను తవ్వడంతో అట్టి కాల్వ ద్వారా రాజాపేట మండలంలోని అనేక గ్రామాలకు తాగునీటితో పాటు



గొలుసు కట్టు చెరువుల ద్వారా సాగునీరు రానున్నదని, భూగర్భ జలాలు పెరగనున్నాయని రైతులు చెప్పారు. మూడు నెలల్లో కాల్వ పూర్తి చేయవచ్చునని, దీంతో మండలానికి ఆలేరు నియోజకవర్గంలోని పలు గ్రామాలకు శాశ్వత నీటి సమస్య పరిష్కారం తీరనుందని రైతులు చెప్పారు. పూర్తి నివేదికను ఎమ్మెల్యే ఐలయ్యకు అందించనున్నట్లు గౌటె లక్ష్మణ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌటె లక్ష్మణ్, ఉపేందర్, లక్ష్మణ్, శ్రీనివాసులు, నరేష్, రాంజీ, జస్వంత్, వెంకటేశం, రమేష్, పుల్లయ్య, రాంజీనాయక్, సత్యనారాయణ, నర్సిరెడ్డి, సునీల్, నర్సింలు, బాలయ్య, పలు గ్రామాల రైతులు పాల్గొన్నారు. అవసరమైతే సొంత నిధులు వెచ్చించి కాల్వల ద్వారా రాజాపేట మండలానికి గొలుసు కట్టు చెరువులకు నీరు అందిస్తానని బీర్ల ఐలయ్య హామీ ఇవ్వడం పట్ల రైతాంగం సంతోషం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు.

# తుల్జా భవాని మాత పండుగలు పాల్గొన్న ప్రభుత్వ విప్

తుర్కపల్లి ప్రభాతవార్త:



తుర్కపల్లి మండలం బిలియా నాయక్ తండాలో తుల్జా భవాని మాత పండుగలో ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు పెద్ద ఎత్తున భారీ గజమాలతో ఘన స్వాగతం పలికారు. తండాకు చెందిన ఎస్టీ సెల్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మాదోదు సుధాకర్ స్వగృహంలో తుల్జా భవాని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాలా చైతన్య మహేందర్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ధనావత్ శంకర్ నాయక్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి, జిల్లా ఓబీసీ కోఆర్డినేటర్ దేవరుప్పల ఐలయ్య, మండల యూత్ అధ్యక్షుడు బాలు యాదవ్, మండల ఉపాధ్యక్షులు బొత్త రాములు, రాజారాం నాయక్, ఓబీసీ మండల అధ్యక్షుడు రామగోని వెంకటేష్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు సోన్నాల రఘు, మాజీ సర్పంచ్ సోమోల వెంకటేశం, నాయకులు ఎరుకల వెంకటేష్ గౌడ్, తహసిల్దార్ దేశ నాయక్, నాయకులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విప్, మునుగోడు ఎమ్మెల్యేను సన్మానించిన మార్కెట్ కమిటీ చైర్మన్

తుర్కపల్లి ప్రభాతవార్త:

తుర్కపల్లి మండలం తిరుమలాపూర్ గ్రామానికి చెందిన ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి మంగళవారం ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యను, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వారిని ఘనంగా సన్మానించారు.

# స్వర్ణగిరిలో ఘనంగా శ్రీ స్వామివారి తిరువీధి ఉత్సవం

## -అంగరంగ వైభవంగా స్వర్ణ గిరీశ్వుడి నిత్య కళ్యాణం

భువనగిరి రూరల్,ప్రభాతవార్త:

శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయనం, శరత్‌ఋతువు, అశ్వ యూజ మాసం శుక్లపక్ష త్రయోదశి మంగళారం చతుర్దశ భువనాధీశుడైన స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వర స్వామివారికి వేకువజామున సుప్రభాత సేవ నిర్వహించి, శ్రీ మహాలక్ష్మి అమ్మవారు కొలువుదీరినటువంటి ముప్పది మూడు కోట్ల దేవతలు, గోవృష్ఠ దర్శనం చేయించి, శ్రీ వెంకటేశ్వర స్వామికి నిత్యారాధన నిమిత్తం అర్చక స్వాములు వేదమంత్రాలతో బంగారు బావి నుండి సువర్ణ బిందె తీర్థమును తీసుకువచ్చి అఖిలాండ బ్రహ్మాండ నాయకుడైన స్వామివారికి మేళతాళ మృదంగం, మంగళధ్వనుల మధ్య నిర్వహించి, స్వామివారిని స్వర్ణభరణాలతో పరిమళభరిత పుష్పములతో శోభాయ మాలంగా అలంకరించి





సహస్రనామార్చన సేవను ఘనంగా నిర్వహించారు. స్వర్ణగిరి నిత్య నూతన వధూవరులైన శ్రీ పద్మావతి వేదా దేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామివారిని పట్టుకు తాంబురాలను ధరింపజేసి మణిమయ శోభిత శర్వాభరణాలతో సుగంధ భరిత కుటుంబాలతో అలాంటి శ్రీవారి వైభో మండపం నందు స్వామివారి ఎత్తుత కళ్యాణ మహోత్సవాన్ని కనుల పండుగ నిర్వహించగా కళ్యాణ మ్ఒత్సవాన్ని తిలకించి భక్తులు మంత్రముగ్ధులై అఖిలాండ కోటి బ్రహ్మాండ నాయకుడి అన్నప్రసాద వితరణలో సుమారు 4,500 మందికిపైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు. అది మాధ్యంతరాహితుడైన స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వరస్వామి వారిని మాడవీధులలో శోభాయా మాలంగా ఊరేగిస్తూ భక్తుల గోవింద నామ స్మరణాలతో మేళతాళ మృదంగా మంగళ ధనుల మధ్య శ్రీ స్వామివారికి తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించి, శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామివారు దేదీప్యమానంగా వెలుగుతున్న సహస్రదీపాల మధ్య ఉయ్యాలలో ఆసునులై భక్తులకు దర్శనం ఇచ్చారు. అర్చక స్వాములు వేద మంత్రం చరణాలతో శ్రీ స్వామివారికి మంగళహారతి సమర్పించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు.

# వైద్యవిద్యార్థిని పట్ల మమతా బెనర్జీ వ్యవహార తీరు గమనార్హం

### భారతీయ వైద్య సంఘం ఆధ్వర్యంలో నిరాహార దీక్ష

### ఐఎంఏ అధ్యక్షురాలు అనిత రాణి



**నల్లగొండ, అక్టోబర్ 15, ప్రభాతవార్త :** పశ్చిమబెంగాల్‌లోని ఆర్.జి.కర్ వైద్య కళాశాలలో వైద్య విద్యార్థిని దారుణంగా మానభంగం చేయడమే కాకుండా హత్యచేసి రెండు నెలలు కావస్తున్నా ఇప్పటికీ ఎలాంటి చర్యలు చేపట్టలేదని ఐఎంఏ నీలగిరి అధ్యక్షురాలు డాక్టర్ అనితారాణి ఆరోపించారు. మంగళ వారం ఈ దాడికి నిరసనగా జిల్లా కేంద్రంలో 12 గంటల నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పశ్చిమబెంగాల్‌లో జూని యర్ డాక్టర్లు, వైద్య విద్యార్థులు గత పదిరోజులుగా నిరవధికంగా నిరాహార దీక్ష చేస్తున్నా. కొందరు విద్యార్థుల ఆరోగ్యం విషమయంగా ఉన్నా ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన లేదని పేర్కొన్నారు. పశ్చిమ బెంగాల్ ముఖ్య మంత్రి, హోమ్ మంత్రి, ఆరోగ్య మంత్రిత్వ శాఖలను స్వయంగా నిర్వ హిస్తున్న మమతా బెనర్జీ నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం గమనార్హం అన్నారు. మమతా బెనర్జీ వ్యవహారశైలికి నిరసనగా నిరవధికంగా నిరాహార దీక్ష చేస్తున్న వైద్యులకు సంఘీభావంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామన్నారు. ఐఎమ్ దేశ వ్యాప్తంగా చేస్తున్న పన్నెండు గంటల నిరాహార దీక్షలో భాగంగా ఐ.ఎమ్.ఎ. నీలగిరి నల్గొండ శాఖ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ వైద్యశాల వద్ద నిరాహార దీక్ష చేయడం జరిగిందని అన్నారు. వైద్య విద్యార్థులు చేస్తున్న పది డిమాండ్లు బాధితురాలి కుటుంబ సభ్యులకు సత్వర న్యాయం చేయాలని ఆమె డిమాండ్ చేశారు. పారదర్శకంగా విచారణ జరిపించాలని తెలిపారు. నిందితులకు వెంటనే చట్టపరమైన శిక్షవేయాలని, వైద్యలకు పనిచేసే స్థలంలో పటిష్ట భద్రత కలిపించాలనీ, డ్యూటీ డాక్టర్‌లకు అవసరమైన సౌకర్యాలు కల్పించాలని కోరారు. ప్రమాదం ఎదురైనప్పుడు పానిక్ బటన్ ఏర్పాట్లు చేయాలని, ప్రభుత్వ, ప్రైవేటు హాస్పిటలపై దాడులు జరగకుండా పటిష్టమైన చట్టం తీసుకురావాలని లేని యెడల ఉద్యమం ఉధృతం చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నీలగిరి సెక్రెటరీ డాక్టర్ రమేష్, తెలంగాణ రాష్ట్ర మాజీ వైస్ ప్రెసిడెంట్ డ్టార్ ఎస్ సి హెచ్. పుల్లారావు, నీలగిరి కోశాధికారి, డాక్టర్ ప్రవీణ్, డాక్టర్ విశ్వజ్యోతి, డాక్టర్ కల్పన, డాక్టర్ సమద్, డాక్టర్ గగన్, డాక్టర్ వర్షప్రియ, డాక్టర్ సౌజన్య పాల్గొన్నారు.

## విద్యా వ్యవస్థను నిర్లక్ష్యం చేస్తున్న ప్రభుత్వం

### ఫీజు రియంబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలి



**తిరుమలగిరి 15 ప్రభాతవార్త** విద్యా వ్యవస్థను రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేస్తుందని ప్రగతీ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఎర్ర నాగయ్య, కరస్పాండెంట్ కోట కొమురయ్య ఆరోపించారు. మంగళవారం పట్టణ కేంద్రంలోని కళాశాల గేట్‌కు తాళం వేసి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం కళాశాల డైరెక్టర్లు రావుల నర్సయ్య, సంకేపల్లి నరోత్తంరెడ్డితో కలిసి మాట్లాడారు. గత మూడేళ్లుగా కళాశాలలకు ప్రభుత్వం ఫీజు రియంబర్స్ మెంట్ బకాయిలు చెల్లించడం లేదన్నారు. దీంతో కళాశాల నిర్వహణ ఇబ్బందిగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. పెండింగ్‌లో ఉన్న ఫీజు రియంబర్స్‌మెంట్ బకాయిలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం నేటికి విద్యాశాఖ మంత్రిని నియమించకపోవడం సరికాదన్నారు. విద్యారంగ సమస్యల పరిష్కారంలో ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణి తగదని పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఫీజు రియంబర్స్‌మెంట్ బకాయిలు, విద్యార్థుల స్కాలర్‌షిప్‌లు విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు వెలుగు సైదులు, సత్యనారాయణ, శ్రీనివాస్, సుధాకర్, కిరణ్, ఓంకార్, కృష్ణ, యాకయ్య, వెంకన్న, సత్యం, రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కాలుష్యకారక సిమెంట్ పరిశ్రమ ఏర్పాటును వ్యతిరేకించాలి

### పరిశ్రమ ఏర్పాటు చేస్తే ప్రజల ప్రాణాలకు ముప్పు

### ప్రతిఘటించకపోతే భవిష్యత్తు మనుగడ ప్రశ్నార్థకం

### ఎన్ఐటీ విశ్రాంత ప్రొఫెసర్ రామచంద్రయ్య

**రామన్నపేట, అక్టోబర్ 15, ప్రభాతవార్త :** ప్రజారోగ్యాన్ని పర్యావరణాన్ని దెబ్బతీసే కాలుష్య కారక సిమెంటు పరిశ్రమను రామన్నపేట - కొమ్మాయిగూడెం గ్రామ రెవెన్యూ పరిధిలో ఏర్పాటు చేయనీకుండా మండల ప్రజలందరూ ముక్త కంఠంతో వ్యతిరేకించాలని లేదంటే భవిష్యత్తు ప్రశ్నార్థకమవుతుందని నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎన్ఐటీ) విశ్రాంత ప్రొఫెసర్ రామచంద్రయ్య అన్నారు. సిమెంటు పరిశ్రమ ఏర్పాటును వ్యతిరేకిస్తూ రామన్నపేట మండల కేంద్రంలోని రహదారి బంగ్లాలో మంగళవారం అఖిలపక్ష పార్టీలు, పర్యావరణ పరిరక్షణ వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన అవాహన సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సిమెంట్ పరిశ్రమ ఏర్పాటు చేస్తే పరిశ్రమ నుండి విడుదలయ్యే రసాయనాలు, దుమ్ము, ధూళి కణాలతో గాలి, నీరు కలుషితమవుతుందని, దీంతో ప్రజలు శ్వాసకోశ, చర్మ, ఉదర, కంటి సంబంధిత వ్యాధుల భారినపడే ప్రమాదం ఉందన్నారు. భూగర్భ జలాలు సైతం కలుషితమై పాడిపంటలు దెబ్బతింటాయని కుల వృత్తుల వారికి ఉపాధి కోల్పోతారని చెప్పారు. పరిశ్రమలు ఏర్పడితే ఉపాధి అవకాశాలు దొరుకుతాయని, గ్రామాల్లో అభివృద్ధి జరుగుతుందనే ప్రచారం అశాస్త్రియమని, గ్రామాల్లో అభివృద్ధి జరగకా తిరోగమనంలో ఉంటుందని స్పష్టం చేశారు. అదేవిధంగా పట్టణ ప్రాంత అభివృద్ధి రాష్ట్ర కార్యదర్శి డీజీ నరసింహారావు మాట్లాడుతూ కాలుష్యం వెదజల్లే పరిశ్రమకు వ్యతిరేకంగా ప్రజలు సంఘటితమై ఉద్యమించకుంటే భవిష్యత్ తరాలు ప్రశ్నార్థకంగా మారుతాయన్నారు. సిమెంటు పరిశ్రమలు నెలకొల్పిన ప్రాంతాల పరిధిలో ఎక్కడా అభివృద్ధి చెందలేదని, ప్రజలు పోరాడకుండా నిర్భందాలు మోపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశాన్ని ప్రభావితం చేసే పెట్టుబడి దారులు గ్రామీణ ప్రాంతాల్లో చొరబడి విస్తృత పరచుకొని గ్రామాలను శ్మశానాలుగా మార్చే ప్రమాదం ఉందని, పరిశ్రమ ఏర్పాటు చేయక ముందే ప్రజలు మేల్కోవాలని పేర్కొన్నారు. ఈనెల 23న జరుగనున్న ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమాంలో మండలంలోని ప్రజలందరూ అధిక సంఖ్యలో పాల్గొని పరిశ్రమ ఏర్పాటుకు వ్యతిరేకంగా అభిప్రాయాలను వెలిబుచ్చాలని తీర్మానించారు. దశల వారీగా చేపట్టనున్న పోరాట కార్యాచరణను రూపొందించారు. సుమారు 600 మందికి పైగా వివిధ పార్టీలు, ప్రజాసంఘాల నాయకులు హాజరైన ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సిరిగిరెడ్డి మల్లారెడ్డి, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మేక అశోక్ రెడ్డి, జల్లెల పెంటయ్య, బీఆర్ఎస్ మండల కార్యదర్శి పోచనబోయిన మల్లేశం, బీజేపీ మండల అధ్యక్షుడు పల్లపు దుర్గయ్య, సీపీఐ మండల కార్యదర్శి ఊట్కూరి నర్సింహ, టిడిపి నాయకులు ఎండీ ఫజల్ బేగ్, డీఎస్పీ జిల్లా అధ్యక్షుడు నల్ల నరేందర్, బీఎస్పీ నాయకుడు గూని రాజు, అఖిల పక్షం నాయకులు గంగుల రాజిరెడ్డి, బొడ్డుపల్లి వెంకటేశం, ఎండీ రెహాన్, జినుకల ప్రభాకర్, చేగూరి గణేష్, మహేష్, గోదాసు పృద్వీరాజ్, కందుల హనుమంతు, జమీరొద్దీన్, నంద్యాల బిక్షం రెడ్డి, నాగటి ఉపేందర్, సాల్వేరు అశోక్, కడారి స్వామి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.







## లతీఫ్ షా ఉర్సు ఉత్సవాలు జరిపే హక్కు మాకే ఉంది

### 400ల సంవత్సరాలుగా మా వంశస్థులు ఉత్సవాలు

### గిట్టని వారు మాపై లేనిపోని ఆరోపణలు

### విలేకరుల సమావేశంలో లతీఫ్ షా దర్గా ముతవల్లిలు



**నల్లగొండ, అక్టోబర్ 15, ప్రభాతవార్త :** నల్లగొండ పట్టణంలోని లతీఫ్ షా ఉర్సు ఉత్సవాలను జరిపే హక్కు తమకే ఉందని సయ్యద్ హాజరత్ లతీ ఫుల్లాషా దర్గా ముతవల్లిలు సల్మాన్ ఖాద్రి, సమీవుల్లా ఖాద్రిలు తెలిపారు. మంగళవారం వారు దర్గా ప్రాంతంలో ఏర్పాటు చేసిన విలేక రులు సమావేశంలో మాట్లాడారు. ఈ సంవత్సరం ఉర్సు ఉత్సవాలను వకుబోర్డ్ ఆధ్వర్యం లో చేస్తామంటూ సోషల్ మీడియాలో వార్తలు చక్కరలు కొడుతున్నాయని అన్నారు. బోర్డు ఇప్పటివరకు తమకు ఎలాంటి ప్రకటన పంపలేదని నోటీసులు కూడా జారీ చేయలేదని అన్నారు. గత 400 సంవత్సరాల నుండి తమ పూర్వికులు ఉత్సవాలను ఘనంగా నిర్వహించే ఉరుసు ఉత్సవాలకు మంచి ఆదరణ ఇప్పటివరకు లభించిందని అన్నారు. తమను భయపెట్టాడానికి కొంతమంది కుట్రలు చేస్తున్నారని అన్నారు. ఈ సంవత్సరం కూడా తమ ఆధ్వర్యంలో ఉరుసు ఉత్సవాలను నిర్వహించడానికి పోస్టర్లు ముదిరించినామని అన్నారు. ఈ నెల 17వ తేదీ నుండి ఉత్సవాలు ప్రారంభం కానున్నాయని అన్నారు.

## నేటి నుండి శ్రీ వేణుగోపాలస్వామి వార్షిక కళ్యాణ మహోత్సవాలు

**చిట్యాల రూరల్, అక్టోబర్ 15, ప్రభాతవార్త :**



చిట్యాల మండలం వట్టిమర్తి గ్రామంలోని శ్రీ వేణుగోపాలస్వామి ఆలయ 17వ వార్షిక కళ్యాణ మహోత్సవాలు ఈనెల 16వ తేదీ బుధవారం నుండి 17వ తేదీ గురువారం వరకు నిర్వహించనున్నట్లు ఆలయ చైర్మన్ నర్రా మోహన్‌రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకుడు అక్కినేపల్లి భీష్మాచారీ ఆధ్వర్యంలో నేటి నుండి నిత్యపూజలతో బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ చేస్తున్నట్లు పేర్కొన్నారు. 16వ తేదీ శుక్రవారం రోజున శ్రీ విశ్వకేరాధన, స్వస్తి పుణ్యాహవాచనం, రక్షాబంధనం, అఖండ జ్యోతిస్థాపన, యజ్ఞం హోమము, నవ కళాశాభిషేకం, అలంకార దివ్యదర్శనం, మద్యాహ్నిక ఆరాధనతో పాటు ప్రత్యేకంగా ఆంజనేయస్వామికి అభిషేకం, సింధూర లేపనం, ఆకు పూజలు, సాయంత్రం ప్రధాన ఆలయములో సామూహిక విష్ణు సహస్రనామ పారాయణం, సాయం ఆరాధన దివ్య ప్రంబంద పారాయణం, శ్రీ సుదర్శన శతకహోవనము, మూలమంత్ర మూర్తిమంత్ర, పంచసూక్త హోమము, నివేదన, మంగళ శాసనము, చాత్మర తీర్థ ప్రసాద గోష్ఠి నిర్వహించనున్నారు. ఈ నెల 17 గురువారం రోజున నిత్యపూజలు, శ్రీకృష్ణయాగము, పూర్ణాహుతి, స్వామివారి తిరుకళ్యాణ మహోత్సవం స్వామివారికి వడిబియ్యం పోసే కార్యక్రమాల అనంతరం భక్తులకు అన్న ప్రసాద వితరణ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. స్వామివారి ఊరేగింపు తర్వాత పవళింపు సేవలతో బ్రహోత్సవాలు ముగుస్తాయని పేర్కొన్నారు. బ్రహ్మోత్సవాలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు. ఈ ఉత్సవాలకు తెలంగాణ శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంలు హాజరవుతారని ఆయన పేర్కొన్నారు.

## ప్రతి ఇంటికి శుద్ధమైన తాగు నీరందించాలి

### -ముగిసిన పంపుమెన్‌ల శిక్షణా శిబిరం

మిర్యాలగూడ, అక్టోబర్ 15 ప్రభాతవార్త

మిషన్ భగీరథ, గ్రామీణ తాగునీటి సరఫరా విభాగం పథకాల అమలులో ప్రధాన భూమిక పోషిస్తున్న పంపుమెన్‌ల శిక్షణా శిబిరం మంగళవారం ముగిసింది. ఈ సందర్భంగా మిషన్ భగీరథ నల్లగొండ సర్కిల్ పర్యవేక్షక ఇంజనీర్ ఎం.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తాగునీటి సరఫరా, వినియోగంలో నీటి వృదాను అరికట్టి ప్రతి ఇంటికి శుద్ధమైన తాగునీరు అందించేలా సిబ్బంది పనిచేయాలన్నారు. పైపులైన్లు లీకేజి, గేట్‌వాల్స్ మరమ్మతులు తదితర పనులను ఎలాంటి అలస్యం లేకుండా తాగునీటి సరఫరాలో అవాంతరాలు కలగకుండా చూడాలన్నారు. అనంతరం వారికి శిక్షణ సర్టిఫికెట్లను మిషన్ భగీరథ(ఇంట్రా) ఉపకార్యనిర్వహణ



ఇంజనీర్ వెంకట్‌రెడ్డి, గ్రిడ్ డిఈఈ అన్వర్, ఎంపిడిఓ శేషగిరిశర్మలతో కలిసి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎఇలు ఉమామహేశ్వరి, మౌనిక, ఎండి సనాఅఫ్రీన్, డి.ఉషాశ్రీ, ఎంపిఓ మాతంగి రమేష్, ల్యాబ్ సిబ్బంది జి.మధు, జి.క్రాంతికుమార్, బ్రహ్మచారి తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ శాసనమండలి ఎన్నికల్లో ఉపాధ్యాయులందరూ ఓటు నమోదు

### -పిఅర్‌టియు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు దామోదర్‌రెడ్డి

మిర్యాలగూడ, అక్టోబర్ 15 ప్రభాతవార్త

రాబోయే ఉపాధ్యాయ శాసనమండలి ఎన్నికల్లో ఉన్నత విద్యాసంస్థల్లో పనిచేసే ఉపాధ్యాయులందరూ ఓటు నమోదు చేసుకోవాలని పిటిఅర్‌యు రాష్ట్రఅసోసియేట్ అధ్యక్షులు యడవెల్లి దామోదర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మిర్యాలగూడ మండలం జప్తివీరప్పగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులతో కలిసి శాసనమండలి ఓటరు నమోదు కార్యక్రమాన్ని అయన ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ నవంబర్ 2018 నుండి 30అక్టోబర్ 2024 మధ్యకాలంలో ఉన్నత విద్యా సంస్థల్లో మూడేళ్లుగా పనిచేసినటువంటి వారు అర్హులన్నారు. అర్హు లైన ప్రతి ఒక్కరూ ఓటర్‌గా నమోదు చేసుకోవాలని,గతంలో నమోదైనటువంటి ఓటర్లు కూడా ప్రస్తుతం నమోదు చేసుకోవాలన్నారు. ఓటరుగా నమోదు చేసుకోవడానికి ఉపాధ్యాయుల సర్వీస్ సర్టిఫికెట్, పాస్‌ఫోటో, ఓటరు గుర్తింపుకార్డు, చిరునామా తదితర వివరాలతో



పిఅర్‌టియు మిర్యాలగూడ మండల శాఖ అధ్యక్ష కార్యదర్శులు కందుల వెంకట్‌రెడ్డి, గుర్రం రమేష్, జిల్లా బాధ్యులు గుడిపాటి కోటయ్యయాదవ్, అంబటి శ్రీనులను సంప్రందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు పి.శిరీష, ఉపాధ్యాయులు గుడిపాటి కోటయ్యయాదవ్,పోరెడ్డి జగదీశ్వర్‌రెడ్డి,వట్టె మాధవి, టి.శ్రీనివాస్‌రెడ్డి, జలరాం, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

## గాలికుంటు నివారణ టీకాలను సద్వినియోగం చేసుకోవాలి

### -పశుసంవర్ధకశాఖ సహాయ సంచాలకులు

### శంకర్‌రావు

మిర్యాలగూడ, అక్టోబర్ 15 ప్రభాతవార్త

పశు సంవర్ధకశాఖ అధ్వర్యంలో ఈనెల 15 నుండి నవంబర్ 14 వరకు గ్రామాల్లో పశువులకు అందించే ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను పాడి రైతులుసద్వినియోగం చేసుకోవాలని పశుసంవర్ధకశాఖ సహాయ సంచాలకులు డాక్టర్ శంకర్‌రావు కోరారు. మంగళవారం మండల పరిధిలోని నందిపాడ్ గ్రామంలో తెల్లపశువులు, నల్ల పశువులకు టీకాలను అందించినట్లు అయన తెలిపారు. ఈ సందర్భంగా మండల పశువైద్యాధికారిణి డాక్టర్ నాయిని దుర్గారమాదేవి మాట్లాడుతూ మండలంలోని తడకమళ్ల, తుంగపాడ్,నందిపాడ్ గ్రామాల్లో 450 పశువులకు టీకాలను చేసినట్లు తెలిపారు. పాడి రైతులు చూడి, పాడి గేదెలకు, 3 నెలలపై బడిన దూడలకు, ఎద్దులకు అవులకు ఉచితంగా గాలికుంటు నివారణ టీకాయిలు



వేయించుకోవాలని సూచించారు. ఈనెల రోజులు పాటు మూడు బృందాలుగా మండలంలోని అన్ని గ్రామాల్లోఈ టీకా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జ్ఞానేశ్వప్రసాద్, జెవిఓ కృష్ణ, విఎ సుబానా, శ్రీకాంత్, సిబ్బంది శ్రీను, నరేష్, నారాయణ, శ్యామ్, వెంకట్‌రెడ్డి, సతీష్, ప్రభాకర్, సందీప్, అశోక్, విజేందర్, వాల్యా తదితరులు పాల్గొన్నారు.

## వివాహములకు ఏర్పాట్లు సిద్దం చేసుకోవచ్చు

### - కొంకపాక శివవిష్ణువర్ధనశర్మ

మేళ్లచెరువు అక్టోబర్ 15 ప్రభాతవార్త



మండల కేంద్రమైన మేళ్లచెరులో మంగళవారం జరిగిన వేద పండితుల సమావేశంలో శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వర స్వామి వారి ఆలయ ప్రధాన అర్చకులు కొంకపాక శివవిష్ణువర్ధన్‌శర్మ మాట్లాడుతూ వివాహములకు ఏర్పాట్లను సిద్ధం చేసుకోవచ్చని దగ్గరలోనే మంచి వివాహ ముహూర్తములు ఉనా ్నయని తెలిపారు. నవంబర్ కార్తీక మాసంలో 3వ తేది రాత్రి, 7వ తేది ఉదయం- రాత్రి, 8వ తేది ఉదయం, 10వ తేది ఉదయం- రాత్రి, 13న ఉదయం, 14వ తేది ఉదయం, 17వ తేదీ మూడు సమయాల్లో, 20వ తేది ఉదయ ం మొత్తం మీద నవంబర్‌లో 12 శుభముహుర్తాలు ఉన్నాయని అన్నారు. డిసెంబర్ మార్గశిర మాస ంలో 4వ తేది, 5వ తేది, 6వ తేది, 11వ తేది, 20వ తేది, 25వ తేదీల్లో వివాహ ముహుర్తాలు ఉన్నాయని అన్నారు. జనవరి మాఘ మాసంలో 31వ తేది ఉ దయం- రాత్రి, ఫిబ్రవరి 2వ తేది, 7వ తేది, 13వ తేది, 14వ తేది, 16వ తేది, 20వ తేది, 22వ తేది 23 తేదీల్లో పెళ్లి ముహుర్తాలు ఉన్నాయన్నారు. మార్చి ఫల్గుణ మాసంలో 2వ, 6వ తేది వివాహ ముహుర్తాలు ఉన్నాయని తెలిపారు. ఈ సమావేశంలో అన్ని గ్రామాల వేద పండితుల పాల్గొన్నారు.

## మూగ జీవాలకు సకాలంలో వైద్యం చేయించుకోవాలి

నేరేడుచర్ల అక్టోబర్ 15 ప్రభాతవార్త



మూగ జీవాలకు జబ్బు చేసిన వెంటనే సకాలంలో వైద్యం చేయించుకొని ఆర్థిక నష్టం జరగకుండా రైతులు జాగ్రత్త వహించాలని నేరేడుచర్ల ప్రాంతీయ పశువైద్య సహాయ సంచాలకులు డాక్టర్ కందుల సత్యనారాయణ సూచించారు. మంగళవారం మున్సిపాల్టీ పరిది. లోని పాత నేరేడుచర్లలో పశు వులకు ఉచిత గాలికుంటు వ్యాధినిరోధక టీకాలు పంపిణీ కార్యక్రమాన్ని ఇంఛార్జ మండల పశువైద్యాధికారి రవినాయక్‌తో కలిసి ప్రారంభించిన సందర్భంగా మాట్లాడారు. ప్రభుత్వం పశు గణాభివృద్ధి కొరకు అందజేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పశు వైద్య సిబ్బంది మూడు బృందాలుగా ఏర ్పడి 10 ఆవులు, 145 గేదెలకు టీకాలువేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది సబెరా, విజయ్, ఇస్మాయిల్, భాస్కర్, స్వప్న, సంపత్, గోపాలమిత్రలు జొన్నలగడ్డ సైదులు, భుజంగరావు, సాయికృష్ణలు పాల్గొన్నారు.

## మిర్యాలగూడ వార్త

## డిజే నిర్వాహకులపై కేసు నమోదు

మిర్యాలగూడ, అక్టోబర్ 15 ప్రభాతవార్త



అనుమతి లేకుండా డిజే ఏర్పాటు చేసి రోడ్డుపై జన్మదిన వేడుకలు జరుపుకున్న జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి చిలుకూరు బాలకృష్ణపైటూటౌన్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రాంబాబు తెలిపారు. పట్టణంలోని రాజీవ్‌చౌక్ వద్ద పెద్ద సంఖ్యలో కార్యకర్తలతో కలిసి పుట్టిన రోజు వేడుకలు జరుపుకోవడంతో భారీ స్థాయిలో ట్రాఫిక్ అంతరాయం ఏర్పడిందని, ప్రభుత్వ ఉతర్వులను, ఉల్లంఘించి, అనుమతి లేకుండా డిసిఎంలో డిజే బాక్స్‌లను పెట్టి ప్రజలకు ఇబ్బంది కలిగించిన కారణంగా బాలకృష్ణతో పాటు డిజే సీజ్ చేసి డిజే యాజమానిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

## అబ్దుల్ కలాం సేవలు మరువలేనివి

### మున్సిపల్ చైర్మన్ భార్గవ్

మిర్యాలగూడ, అక్టోబర్ 15 ప్రభాతవార్త



దేశానికి మాజీ రాష్ట్రపతి ఏ.పి.జె అబ్దుల్ కలాం చేసిన సేవలు మరువలేనివని మిర్యాలగూడ మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ అన్నారు. కలాం జయంతిసందర్భంగా మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కలాం తుదిశ్వాస వరకు భారత్‌దేశానికి సేవ చేశారన్నారు. ప్రతి ఒకరు కలాంను అదర్శంగా తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు తిరునగరు నాగలక్ష్మిభార్గవ్,అమృతం దుర్గాసత్యం, పత్తిపాటి సంతానవాబ్, చీదెళ్ల సత్యవేణిశ్రీనివాస్, స్వర్ణవజ్రం, సాధినేని స్రవంతిశ్రీనివాస్‌రావు, మల్గం రమేష్, సాదేశాఖాదర్, బంటు రమేష్,సలీం, బిజెపిఫ్లోర్ లీడర్ రమాదేవిశ్యామ్, తలకోల సుజాత, ఉబ్బపల్లి మధు తదితరులు పాల్గొన్నారు.

## గాలి కుంటు వ్యాధి నివారణకు టీకాలు

రాజాపేట, అక్టోబర్ 15 ప్రభాతవార్త :



గాలి కుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం మంగళవారం సింగారం గ్రామంలో పశు వైద్య సహాయ సంచాలకులు గోపిరెడ్డి ప్రారంభించారు. రైతులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాల ప్రాముఖ్యత, వ్యాధికి సంబంధించిన లక్షణాలు, వ్యాధి రాకుండా రైతులు పశువులకు, గేదెలకు గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పశువైద్యాధికారి ఎం. చంద్రారెడ్డి, పశువైద్య సహాయకులు జి. అశోక్,గోపాలమిత్రలు ఎస్.బాలకిషన్, బి. రామచందర్ పాల్గొన్నారు.

# ఉచిత గాలికుంటు వ్యాధినివారణ టీకాలను సద్వినియోగం చేసుకోవాలి

పెన్‌పహాడ్,15అక్టోబర్,(ప్రభాతవార్త):

పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 15 నుండి నవంబర్ 15 వరకు మండలంలోని అన్ని గ్రామాల్లో పశువులకు అందించే ఉచిత గాలికుంటు వ్యాధినివారణ టీకాలను పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని పశువైద్యాధికారి ఏ.వెంకన్న కోరారు. మంగళవారం మండల పరిధిలోని దుబ్బ తండ గ్రామంలో 35 తెల్ల పశువులు,40 నల్ల పశువులకు టీకాలను అందించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాడి రైతులు చూడి పాడి గేదెలకు 3 నెలలు పైబడిన దూడలకు , ఎద్దులకు, ఆవులకు ఉచితంగా గాలికుంటు వ్యాధినివారణ టీకాలను వేయించుకోవాలని సూచించారు.ఈ నెల రోజులపాటు 3 బృందాలుగా మండలంలోని అన్ని గ్రామాల్లో ఈ టీకా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.అపోహలు వీడి రైతులు ఈ



సదవకాశాన్ని వినియోగించుకోవాలని అన్నారు.కార్యక్రమంలో గోపాల మిత్రలు మాతంగి సైదయ్య, మేకపోతుల సైదులు,రైతులు,తదితరులు పాల్గొన్నారు.

# ఆలయ గోపు నిర్మాణానికి విరాళం అందించిన పూర్వ విద్యార్థులు

## అభినందనలు తెలిపిన ఆలయ చైర్మన్ కోటిరెడ్డి

పెన్‌పహాడ్,15అక్టోబర్,(ప్రభాతవార్త):

మండల పరిధిలోని లింగాల గ్రామంలో శ్రీ కనకదుర్గ దేవాలయం ఆలయ గోపుర నిర్మాణానికి గ్రామానికి చెందిన 1984-85 సంవత్సరంలో 10వ తరగతి విద్యను అభ్యసించిన పూర్వ విద్యార్థులు ఆలయ కమిటీ చైర్మన్ కేసిరెడ్డి కోటిరెడ్డికి మంగళవారం 10వేల రూపాయల విరాళాన్ని ఆ బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు కెసిరెడ్డి రంగారెడ్డి, షేక్ మహబూబ్ అలీ చేతులమీదుగా అందించారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ పూర్వ విద్యార్థులను అభినందించారు. ఈ బృహత్తర కార్యక్రమానికి దాతలు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మామిడి వెంకన్న, శివాలయ కమిటీ అధ్యక్షులు దాచేపల్లి సుధాకర్, ఆలయ కమిటీ



కార్యదర్శి మామిడి అరవిందు,కోశాధికారి ఏనురాజు, దుర్గయ్య, సలహాదారులు మామిడి శ్రీనివాస్, నాయకులు మామిడి సైదులు, మామిడి చంద్రంగౌడ్, మజ్జిగపు నర్సిరెడ్డి,ముదిగొండ లక్ష్మీనరసయ్య,పాల్వాయి ప్రభాకర్, నూకల వెంకన్న,తదితరులు పాల్గొన్నారు.

# టీకా కరణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

త్రిపురారం,15అక్టోబర్,(ప్రభాతవార్త):

వ్యవసాయ అనుబంధ రంగాలలో ప్రధానమైన పశుసంపదకు వ్యాధులు సోకకుండా పశువులకు శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గాలికుంటు వ్యాధుల నివారణ టీకా కరణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల పశువైద్యాధికారి డా.చందూరి నాగేంద్ర అన్నారు.పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 15 నుండి వచ్చే నెల 14 వరకు నిర్వహించనున్న ఉచిత గాలికుంటుతు వ్యాధి నివారణటీకా కరణ కార్యక్రమాన్ని మంగళవారం ఆయన స్థానిక పశువైద్యశాలలో ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక పశు వైద్యశాల ఆధ్వర్యంలో 3బృందాలు వివిధ గ్రామాలలో నిర్దేశిత షెడ్యుల్ ప్రకారం నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాన్ని రైతులు వినియోగించుకుని నల్ల,తెల్లరకం పశువులకు ముందస్తు టీకాలు వేయించుకోవాలని అన్నారు.రెండు ఆవులు, 78 గేదెలకు టీకాలు వేసినట్లు



తెలిపారు.ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది ఎన్.రాఖేల్,జి.కృష్ణ,తదితరులు ఉన్నారు.

## ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయాలి

త్రిపురారం,15అక్టోబర్,(ప్రభాతవార్త):

రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు కత్తి లింగారెడ్డి అన్నారు.త్రిపురారం మండలంలోని కంపసాగర్ సిపిఎం పార్టీ 18వ శాఖ మహాసభ మంగళవారం కొప్పు వెంకన్న అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా లింగారెడ్డి జెండా ఆవిష్కరించి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన 2 లక్ష రుణమాఫీ అందరికీకాలేదని అన్నారు.ఎలాంటి షరతులు లేకుండా అందరికీ రుణమాఫీ చేయాలని అన్నారు.గ్యాస్ సబ్సిడీ,200యూనిట్ల ఉచిత విద్యుత్ అందరికీ అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.అదేవిధంగా వితంతువులు, వికలాంగుల పెన్షన్ 4 వేలు ఇవ్వాలని ,ఇల్లు లేని నిరుపేదలకు ఇల్లు,ఇంటి స్థలం,నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇవ్వాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శులు దైద శ్రీను,దుబ్బ రామచంద్రయ్య, మండల కమిటీ సభ్యులు వల్లపు వెంకన్న, చంద్రశేఖర్, అల్లంపల్లి మంగమ్మ,కందిమల్ల వీరారెడ్డి, వల్లపు సోమయ్య, వల్లపు చంద్రకళ,మేదరి వెంకులు,తిరిగి సైదులు,అవిరెండ్ల జానయ్య,తదితరులు పాల్గొన్నారు.



# కేతిరెడ్డి ఆనకట్టను పరిశీలించిన ఇరిగేషన్ శాఖ సిఈ

తుంగతుర్తి 15 ప్రభాతవార్త



మండల పరిధిలోని గొట్టిపర్తి గ్రామంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు గ్రామంలోని కేతిరెడ్డి ఆనకట్టను ఇరిగేషన్ శాఖ సిఈ శివధర్మ తేజ మంగళవారం పరిశీలించారు. ఇటీవల కురిసిన వర్షాలకు కేతిరెడ్డి ఆనకట్ట పాడవగా ఎమ్మెల్యే మందుల సామెల్ దృష్టికి గ్రామస్తులు తీసుకెళ్లడంతో వెంటనే ఇరిగేషన్ అధికారులకు ఫోన్ చేసి తక్షణమే గ్రామాన్ని సందర్శించి కేతిరెడ్డి ఆనకట్టను పరిశీలించి పూర్తిస్థాయిలో రైతాంగానికి అందుబాటులో ఉండే విధంగా ఎస్టిమేట్ ఇవ్వాలని ఆదేశించారు. ఈ ఆనకట్ట పూర్తయితే సుమారు 15 గ్రామాల రైతులకు సాగునీరు తాగునీరు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. గ్రామాన్ని సందర్శించిన అధికారులు ఆనకట్టను పరిశీలించి పూర్తిస్థాయిలో ప్రభుత్వానికి నివేదిక అందజేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈఈ సత్యనారాయణ, డిఈ నవీన్, ఏఈలు శ్రీకాంత్, కళ్యాణ్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిలకల వెంకన్న, మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు చింతకుంట్ల వెంకన్న, రైతులు తదితరులు పాల్గొన్నారు.

సూర్యాపేట వార్త

# ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

గరిడేపల్లి,అక్టోబర్ 15 ప్రభాతవార్త



మండలంలోని కల్మల్‌చెర్వు గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదివిన పూర్వ విద్యార్థులు మంగళవారం ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా జరుపుకున్నారు. 1996 – 2000 సంవత్సరంలో ఆరవతరగతి నుంచి పదవతరగతి వరకు చదివిన పూర్వ విద్యార్థులు ఈ సమ్మేళనాన్ని నిర్వహించుకున్నారు. 24 సంవత్సరాల అనంతరం చిన్నతనంలో చదువుకున్న స్నేహితులంతా ఒకే వేదికపై కలవటంతో పూర్వ విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు. ఎంతో ఉల్లాసంగా ఉత్సాహంగా చిననాటి జ్ఞాపకాలను తోటి స్నేహితులతో పంచుకున్నారు. పాఠాలు బోధించిన ఉపాధ్యాయులను ఈసందర్భంగా ఘనంగా సన్మానించారు. ముందు వందేమాతరం గీతం ఆలపించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. తమతో పాటు చదువుకుని చనిపోయిన స్నేహితులకు నివాళులు అర్పించారు. అందరు తమ పరిచయాన్ని చేసుకుని ప్రస్తుతం నిర్వహిస్తున్న బాధ్యతలను స్నేహితులతో పంచుకున్నారు. ఉపాధ్యాయుల ఆశీర్వాదం తీసుకున్నారు. ఆద్యంతం ఎంతో ఉల్లాసంగా ఉత్సాహంగా జరుపుకున్న కార్యక్రమంలో పూర్వ ఉపాధ్యాయులు రావిరాల అంజయ్య,రంగారెడ్డి, పూర్వ వాచ్‌మెన్ నర్సోజి, పూర్వ విద్యార్థులు దుర్గ, కల్పన, రాంబాబు, చంద్రయ్య, సంజీవ్, నాగేశ్వర్, రవి, రాముడు, సైదులు, శ్రీను, నరేష్, శ్యాంసుందర్, నాగాచారి, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# యువకుడు అదృశ్యం

పెన్‌పహాడ్,15అక్టోబర్,(ప్రభాతవార్త):

యువకుడు అదృశ్యమైన సంఘ టన మండల పరిధిలోని సింగారెడ్డి పాలెం గ్రామంలో చోటు చేసుకుంది.ఎస్ఐ పెరిక రవీందర్ తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన పచ్చిపాల లింగరాజు ఈ నెల 13న మధ్యాహ్నం సమయంలో తన అత్తగారి గ్రామమైన చివ్వెంల మండలం తిమ్మాపురం గ్రామానికి వెళుతున్నానని బయలుదేరి ఇంతవరకు అక్కడికి వెళ్లలేదని, అతని వద్ద ఫోన్‌కూడా లేదని ,బంధువులకు ఫోన్ చేసినా ఆచూకి లభించలేదని యువకుడి తండ్రి పచ్చిపాల మల్లయ్య అందించిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.



# పేద విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం

మోత్కూర్ (ప్రభాతవార్త):

మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలోని ఎస్సీ బాలుర గురుకుల పాఠశాలకు మంగళవారం పాఠశాల యాజమాన్యం తాళం వేసి విద్యార్థులను బయట నిలబెట్టారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ మెంబర్ ధర్నా నిర్వహించి, మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి ఎస్సీ గురుకుల అద్దె భవనాలకు రెంటు చెల్లించలేదని, పాఠశాలకు తాళం వేసి విద్యార్థులను పాఠశాలలకు ముందు నిల్చోబెట్టాదన్ని ఎస్ఎఫ్ఐ ఖండిస్తున్నామని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆర్భాటాలు తప్ప ఆచరణలో మాత్రం కనపడుతా లేదని అన్నారు. తక్షణమే పెండింగులో ఉన్న తొమ్మిది నెలల రెంటు తక్షణమే విడుదల చేసి విద్యార్థులను లోపలికి అనుమతించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలలో విద్య బోధన అందించాలి

**-డిఈఓ కే.సత్యనారాయణ**

మోటకొండూర్ ప్రభాతవార్త:

ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలలో విద్య బోధన అందించాలని యాదాద్రి భువనగిరి జిల్లా విద్యాశాఖాధికారి కే.సత్యనారాయణ అన్నారు. ఆయన మంగళవారం మోటకొండూర్ మండల పరిధిలోని ముత్తిరెడ్డిగూడెంలో గ్రామంలో జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలలను మంగళవారం సందర్శించి తరగతి గదులలోని విద్యార్థులతో ముచ్చటించారు. అనంతరం ఉపాధ్యాయులతో మాట్లాడుతూ.. పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచాలని, మధ్యాహ్న భోజన పథకం సక్రమంగా అమలయ్యే విధంగా చూడాలని అన్నారు. విద్యార్థులకు పాఠశాలలో ఎలాంటి అసౌకర్యాలు లేకుండా చూస్తూ



తల్లిదండ్రులను ప్రోత్సహించి అధిక సంఖ్యలో పిల్లలని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించే విధంగా మోటివేషన్ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎండీ.గఫార్, రజిత, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

# యాదాద్రి భువనగిరి వార్త

## జై భీమ్ యూత్ అధ్యక్షుడిగా భూపతి బాలకిషన్ ఎన్నిక

రాజాపేట, అక్టోబర్ 15 ప్రభాతవార్త :



రాజాపేట మండలంలోని పారుపల్లి గ్రామానికి చెందిన జై భీమ్ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడిగా భూపతి బాలకిషన్ సోమవారం రాత్రి ఎన్నికైనట్లుగా నిర్వాహకులు భూపతి వెంకటేష్ తెలిపారు. గౌరవ అధ్యక్షులుగా భూపతి రాంచందర్, ఉపాధ్యక్షులుగా భూపతి శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శిగా భూపతి పరమేష్, సంయుక్త కార్యదర్శిగా భూపతి రాజు, గౌరవ సలహాదారుగా భూపతి రాజు, గౌరవ సలహాదారుగా భూపతి మహేష్, పెద్ద బాబురావు, రాజు, తాటికాయల సిద్దులు, సాంస్కృతిక కార్యదర్శిగా తాళ్లపల్లి బాలరాజు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా బాలకిషన్ మాట్లాడుతూ యూత్ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని, తన ఎన్నికకు సహకరించిన సభ్యులందరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మోత్కుపల్లి నవీన్‌కుమార్, భూపతి బాలరాజు, భూపతి పాండు, భూపతి మహేందర్, మోత్కుపల్లి ముఖేష్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి ఉత్తంకుమార్ రెడ్డిని కలిసిన ఎమ్మెల్యే కుంభం

**-అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు మంజూరు చేయాలని వినతి**

భువనగిరి రూరల్,ప్రభాతవార్త:

భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మంగళవారం నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని కలిసి బునాదిగాని, పిలాయిపల్లి, ధర్మారెడ్డిపల్లి కాల్వలకు త్వరితగతిన నిధులు మంజూరు చేయాలని, చిన్నేరువాగుపై నాలుగు చెక్ డ్యాంలు, వడపర్తి, అనాజీపురం, బొల్లేపల్లి, మాదారం వద్ద చెక్ డ్యాంలు నిర్మించాలని కోరగా సానుకూలంగా స్పందించిన మంత్రి అందుకు సంబంధించిన అధికారులను ఆయన ఆదేశించినట్లు తెలిపారు. అనంతరం మైనర్ ఇరిగేషన్ ఈఎన్‌సీ



చంద్రశేఖర్‌ని, డిప్యూటీ ఈఎన్‌సీ శ్రీనివాస్‌ని కలిసి బొల్లేపల్లి, భీమలింగం, అలినగర్ కాల్వల అభివృద్ధిపై చర్చించారు.

# పశువులకు ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు

గుండాల ప్రభాతవార్త:

మండలంలోని బండకొత్తపల్లి గ్రామంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో సుమారు 150 పశువులకు ఉచితంగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను వేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండల పశు వైద్యాధికారి డాక్టర్ ప్రత్యూషా మాట్లాడుతూ.. రైతులు సకాలంలో పశువులకు వ్యాధి నివారణ టీకాలు ఇప్పించాలని, పశువులు కలిగి ఉన్న ప్రతి ఒక్క రైతు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి కోరారు. ఈ కార్యక్రమంలో సుద్దాల పశు వైద్యాధికారి డాక్టర్ యాకూబ్, విఏ ప్రవీణ్, గోపాలమిత్రలు గోవింద్, కిష్టయ్య, నరేష్, శ్రీను, శేఖర్, సోమశేఖర్ రైతులు పాల్గొన్నారు.



# ఫీజు రీయంబర్స్మెంట్, స్కాలర్షిప్ విడుదల చేయాలి

**-ప్రైవేట్ డిగ్రీ, పీజీ కళాశాలల ఆధ్వర్యంలో ర్యాలీ, ధర్నా**

భువనగిరి రూరల్,ప్రభాతవార్త:

పట్టణంలో డిగ్రీ, పీజీ కళాశాలల ఆధ్వర్యంలో మంగళవారం ర్యాలీ నిర్వహించి ధర్నా చేశారు. ఈ సందర్భంగా కళాశాల యాజమాన్య భాగస్వాములు చిక్క ప్రభాకర్, సింగనబోయిన మల్లేశం, దరిపెల్లి నవీన్ కుమార్, ఏ.మణిపాల్ రెడ్డిలు మాట్లాడుతూ.. గత మూడు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయంబర్స్‌మెంట్ స్కాలర్‌షిప్‌లను తెలంగాణ ప్రభుత్వం గత మూడు సంవత్సరాల నుండి విడుదల చేయకపోవటంతో లెక్చరర్స్ వేతనాలు, కళాశాల భవనం అద్దె, విద్యుత్ బకాయిలు, ప్రాపర్టీ టాక్స్, ఇతర ఖర్చుల వల్ల కళాశాలల నిర్వహణ భారంగా మారటం వల్ల నిర్వహిస్తున్న నిరవధిక కళాశాలల రెండవరోజు బంద్‌లో భాగంగా తమకు ప్రభుత్వం తరపున రావలిసిన




పెండింగ్ బకాయిలు వెంటనే చెల్లించాలని, లేనియెడల ఈ బంద్‌ను ఇలాగే కొనసాగిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం కర్తాల శ్రీనివాస్, జి.ఎల్లేష్, కె.రమేష్, సంతోష్, జె.వెంకన్న, నవీన్, బాలేశ్వర్, వెంకటరమణ, నల్ల మాస రాజు, శ్రవణ్ కుమార్ రెడ్డి, ఫుల్ చందు, దీపిక, శిరీష తదితరులు పాల్గొన్నారు.

# పీడీఎస్‌యు అర్ధ శతాబ్దపు సభను జయప్రదం చేయాలి

భూదాన్ పోచంపల్లి ప్రభాతవార్త:

మున్సిపల్ కేంద్రంలోని పీడీఎస్‌యు పివైఎల్ ఆధ్వర్యంలో అర్ధ శతాబ్దము ఉత్సవ సభ గోడపత్రికలను ఆవిష్కరించడం జరిగింది. అనంతరం పీవైఎల్ పోచంపల్లి పట్టణ శాఖ కార్యదర్శి పగడాల శివ మాట్లాడుతూ.. ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పిడిఎస్యు 50 ఏళ్లుగా విద్యార్థుల హక్కుల కోసం అలుపెరుగని పోరాటాలు చేస్తూ విద్యార్థి ఉద్యమంలో తన పాత్ర క్రియాశీలకంగా పోషిస్తుంది. విద్యార్థుల స్కాలర్షిప్ల హాస్టల్ వసతులు ఉద్యోగ నోటిఫికేషన్‌ల కోసం తెలంగాణ ఉద్యమ మొదలగు ఎన్నో ఉద్యమాలలో ముందుండి పోరాడుతుందని జార్జి రెడ్డి కలలు కన్నా విద్యావ్యవస్థను పూర్తిగా ప్రతిష్టం చేస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అక్టోబర్ 24న హైదరాబాద్ ఉస్మానియా యూనివర్సిటీలో ఠాగూర్ ఆల్టోరియంలో భారీ ఎత్తున బహిరంగ సభ ఏర్పాటు చేస్తున్నందున ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరుకున్నారు.




# వివేరా హోటల్‌లో ఫుడ్ సేఫ్టీ అధికారుల తనిఖీలు

**-ఆహార నాణ్యత పాటించని హోటల్స్‌పై కఠిన చర్యలు తీసుకుంటాం**

భువనగిరి రూరల్,ప్రభాతవార్త:

పట్టణంలోని బైపాస్‌లో గల వివేరా హోటల్‌లో వినియోగదారుల ఫిర్యాదు మేరకు మంగళవారం ఫుడ్ సేఫ్టీ అధికారులు ఆకస్మిక దాడులు జరిపి తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా హోటల్‌లోని వంటగదిని, స్టోర్ రూమ్‌ను పరిశీలించారు. నాణ్యత కలిగిన వస్తువులను మాత్రమే వాడాలని, నిల్వ ఉంచిన ఆహార పదార్థాలను వాడకూడదని, నాణ్యమైన ఆహార పదార్థాలని ప్రజలకు అందించాలని, లేనిచో చట్టబరమైన చర్యలు తప్పవని ఫుడ్ స్టేఫ్టీ డిజిగ్నేటెడ్ ఆఫీసర్ డాక్టర్ ఎం.సుమన్ కళ్యాణ్, ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ స్వాతిలు హెచ్చరించారు. హోటల్‌లో సేకరించిన షాంపుల్స్ కల్తీవని తేలినట్లయితే చట్టపరమైన చర్యలు తప్పవు అన్నారు.



# సీపీఎం 8వ మండల మహాసభను జయప్రదం చేయాలి

తుర్కపల్లి ప్రభాతవార్త:




ఈనెల 17న జరిగే సీపీఎం ఎనిమిదవ మండల మహాసభను జయప్రదం చేయాలని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు కల్లూరి మల్లేశం అన్నారు. మంగళవారం తుర్కపల్లి మండల కేంద్రంలో మండల కమిటీ సమావేశాన్ని గడ్డమీది నరసింహ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈనెల 17న తుర్కపల్లి మండల నిర్వహిస్తున్న మహాసభను అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. ఈ మహాసభకు జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్, కార్యదర్శి వర్గ సభ్యులు బట్టుపల్లి అనురాధ, కల్లూరి మల్లేశం హాజరవుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి పోతరాజు జహంగీర్, నాయకులు కొక్కొండ లింగయ్య, తలారి మాతయ్య, వెంకటేశం పాల్గొన్నారు.

# ముస్లిం మైనార్టీ గురుకుల పాఠశాలకు తాళాలు

### - 13 నెలల అద్దె చెల్లించకపోవడంతో తాళం వేసిన బిల్డింగ్ యాజమాన్యం

*హుజూర్‌నగర్‌టౌన్ అక్టోబర్ 15 ప్రభాతవార్త*





తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలకు, వసతి గృహాలకు గత 13 నెలలు గడుస్తున్నా భవన యజమానులకు అద్దెలు చెల్లించకపోవడంతో నిరసిస్తూ మైనార్టీ గురుకుల పాఠశాలల బిల్డింగ్ యాజమాన్యాల కమిటి పిలుపు మేరకు మంగళవారం హుజూర్‌నగర్ పట్టణంలోని తెలంగాణ ముస్లిం మైనార్టీరెసిడెన్షియల్ పాఠశాల బిల్డింగ్ యజమానులు వనం రమేష్, నామని మధుబాబులు మంగళవారం పాఠశాల గేటుకు తాళాలు వేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హుజూర్‌నగర్‌లో ముస్లిం మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలకు ఒక్క నెలకు రూ.లక్ష చొప్పున బిల్డింగ్ అద్దెకు ఇచ్చామని, తమకు గత 13 నెలలుగా అద్దె చెల్లించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే విషయంపై తెలంగాణ ముస్లిం మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాల రాష్ట్ర కమీషనర్‌కు, జిల్లా సంబంధిత అధికారులకు ఎన్నిసార్లు సమస్యను తెలియజేస్తూ వినతులిచ్చినా ప్రయోజనం లేకుండా పోయిందన్నారు. మాకు రావలసిన బకాయి అద్దెలు చెల్లించే వరకు గు రుకుల పాఠశాల గేట్ తాళాలు తెరిచే సమస్య లేదన్నారు. కళాశాలకు తాళం వేసి ఉండటం వల్ల పాఠశాలకు వచ్చిన ప్రిన్సిపాల్ సహా టీచర్ స్, విద్యార్థినిలు పాఠ శాల బయటే నిరీక్షణ చేయాల్సిన పరిస్తితి నెలకొంది. దీంతో విద్యార్థులు, టీచర్లు ఎండలో నానా అవస్థలు పడ్డారు.




## పుట్ట సైదులు అకాల మరణం బాధాకరం

*హుజూర్‌నగర్‌టౌన్ అక్టోబర్ 15 ప్రభాతవార్త*



పుట్ట సైదులు అకాల మరణం బాధాకరమని పలువురు నాయకులు అన్నారు. మంగళవారం హుజూర్‌నగర్‌లో అనారోగ్యంతో మృతి చెందిన పుట్ట సైదులు భౌతికకాయంపై పూలమాలలువేసి పలు పార్టీల నాయకులు నివాళులర్పి ంచి మాట్లాడుతూ హుజూర్‌నగర్ నియోజకవర్గంలో నాడు విద్యార్థి, యువజన సంఘం నేతగా అనేక ఉద్యమాలలో పాల్గొన్న నాయకుడు పుట్ట సైదులు అన్నారు. ఇటీవల కాలంలో గరిడేపల్లి మండలం కాచవారిగూడెంలో మాతృమూర్తిని ఊరిసర ్పంచ్‌గా గెలిపించుకొని గ్రామం అభివృద్ధిలో తన వంతు కృషి చేశారని నాయకులు కొనియాడారు. హుజూర్‌నగర్ కేంద్రంగా వామపక్ష ఉద్యమంలో చురుకైన నాయకుడిగా పనిచేసివిద్యార్థి, యువజన సమస్యల పరిష్కారం కొరకు ఆయన పని చేశాడన్నారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక ్కరు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టియుసి రాష్ట్ర కార్యదర్శి యరగాని నాగన్నగౌడ్, సిపిఐ నాయకులు కంబాల శ్రీనివాస్, మేకల శ్రీనివాస్, ధనుంజయనాయుడు, దొంతగాని సత్యనారాయణ, సోమగాని కృష్ణ, ఆర్ఎంపి, పిఎంపి సంఘం నాయకులు మన్సూ ర్‌అలీ, కాంగ్రెస్ నాయకులు గొట్టె రామయ్య, అజీజ్‌పాషా, అట్లూరి హరిబాబు, జాల గు రవయ్య, దేవరం రవీందర్‌రెడ్డి, పందిరి పుల్లారెడ్డి, ఇందిరాల రామకృష్ణ, పాలకూరి బాబు, కోలపూడి యోహాన్, జానీ తదితరులు పాల్గొనా ్నరు.

## ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం పిఆర్‌టియు అభ్యర్థిని గెలిపించండి

*నేరేడుచర్ల అక్టోబర్ 15 ప్రభాతవార్త*



ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం ఎమ్మెల్సీ ఎన్నికల్లో పిఆర్‌టియు అభ్యర్థిని గెలిపించాలని పిఆర్‌టియు నేరేడుచర్ల మండల అధ్యక్షుడు యడవెల్లి సత్యనారాయణరెడ్డి, మాజీ అధ్యక్షుడు చల్లా ప్రభాకర్‌రెడ్డిలు కోరారు. మంగళవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పిఆర్‌టియు మండల శాఖ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ నల్లగొండ, ఖమ్మం, వరంగల్ ఓటర్ నమోదు అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతూ మార్చిలో జరగబోయే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పిఆర్‌టియు అభ్యర్థి పింగిలి శ్రీపాల్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటువేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఉపాధ్యాయులందరు యూనియన్లకు అతీతంగా మద్దతు పలకాలని కోరారు. ఈ కార్య క్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బట్టు మధు, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు మామిళ్ల శ్రీనివాసరెడ్డి, కట్ట శ్రీనివాస్‌రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి మాతంగి సైదులు, రాష్ట్ర ఉపాధ్యక్షులు రమావత్ దీప్లానాయక్, రాష్ట్ర కార్యదర్శి దాసరి శ్రీనివాస్, జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు చందమల్ల వెంకన్న, జిల్లా ఉపాధ్యక్షులు కీసర ప్రసాద్, జిల్లా కార్యదర్శి పొలిశెట్టి శ్రీధర్, పిఆర్‌టివో సీనియర్ నాయకులు కొణతం వెంకటరెడ్డి, ఎం.వెంకటరెడ్డి, పి.వీరబాబు, జానకిరాములు, బాలు, ఎస్.శ్రీనివాస్, బికోజి, యాదగిరి, బి.కృష్ణారెడ్డి, ఎం.భానుమతి, ఎం.నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అబ్దుల్ కలాం జయంతి

*నేరేడుచర్ల అక్టోబర్ 15 ప్రభాతవార్త*



భారత మాజీ రాష్ట్రపతి, మిస్సైల్ మేన్ ఆఫ్ ఇండియా, భారతరత్న డాక్టర్ ఏపిజె.అబ్దుల్ కలాం జయంతి మహోత్సవాన్ని మంగళవారం నేరేడుచర్ల జిల్లా పరిషత్‌ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు బట్టు మధు, నేరేడుచర్ల లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు జిలకర రామస్వామి, ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ నేరేడుచర్ల హరివిల్లు అధ్యక్షురాలు వీరవెల్లి శ్రీలత అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించి మాట్లాడుతూ భారత రాష్ట్రపతిగా, శాస్త్రవేత్తగా భారత రక్షణ రంగానికి మిస్సైల్ ఆవిష్కరణలో భారత ఖ్యాతిని విశ్వవ్యాప్తం చేసిన మహనీయుడు, భారతీయ యవతను తన ప్రసంగాలతో ప్రభావితం చేసిన గొప్ప మేధావి అబ్దుల్ కలాం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పి.వీరబాబు, ఎం.సైదులు, రషీద్, శౌరి, వెంకటేశ్వరరావు, జానకిరాములు, నరసింహారావు, మాధవి, అన్నపూర్ణ, నాగమణి, బికోజి, రామ్మూర్తి, బాలు, శ్రీనివాసరెడ్డి, యాదగిరి, శ్రీనివాసరావు, విజయలక్ష్మి, నాగేష్,సరస్వతి, వెంకటేశ్వర్లు తదితరులు

## శ్రీ కోదండ రామాలయంలో దొంగతన యత్నం

*నేరేడుచర్ల అక్టోబర్ 15 ప్రభాతవార్త*



నేరేడుచర్లలోని శ్రీ కోదండ రావ ాలయంలో గుర్తు తెలియని వ్యక్తులు దొంగతన యత్నానికి పా ్పడినట్లు ఆలయ కమిటి చైర్మన్ కొణతం సత్యనారాయణరెడ్డి వ ంగళ వారం తెలిపారు. చైర్మన్ వివరాల ప్రకారం గుర్తు తెలియని వ్యక్తులు ఆలయ ప్రధాన ద్వారాని కి గల బేడం పగులగొట్టి తాళాన్ని తీసుకు వెళ్లినట్లు, వాచ్‌మెన్ ఆలయానికి గల రెండు గేట్లకు తాళం వేసి పక్కనే ఉన్న గదిలో నిద్రించాడని గుర్తు తెలియని వ్యక్తి ప్రహరీ గోడపై నుండి వచ్చి దొంగతన యత్నానికి పాల్పడినట్లు తెలిపారు. మంగళవారం ఉదయం ఆలయ పూజారి ఆశిష్ ఆలయానికి వచ్చి తలుపు తీయబోగా దొంగతనయత్నం జరిగినట్లు గమనించి సమాచారం ఇచ్చినట్లు ఆయన తెలిపారు. ఆలయంలో ఎలాంటి వస్తువులు అపహరణకు గురి కాలేదని పేర్కొన్నారు.

## రెండవ రోజుకు చేరిన ప్రైవేట్ డిగ్రీ కళాశాలల నిరవధిక బంద్

*నేరేడుచర్ల అక్టోబర్ 15 ప్రభాతవార్త*



గత మూడు సంవత్సరాలుగా ప్రైవేట్ డిగ్రీ కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు ఫీజు రియంబర్స్‌మెంట్ నిధులు విడుదల చేయకపోవడంతో రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేట్ డిగ్రీ, పిజి కళాశాలలు నిరవధిక బంద్‌లో భాగంగా మంగళవారం నేరేడుచర్ల పట్టణంలోని న్యూ అరబిందో డిగ్రీ కళాశాలలో రెండవ రోజు బంద్ పాటించి ని రసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ కట్టా ప్రవీణ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ఇవ్వాల్సిన ఆర్టీఎఫ్ చెల్లించకపోవడంతో కళాశాలనిర్వహణ భారంగా మారిందన్నారు. తప్పనిసరి పరిస్థితుల్లో జరుగుతున్న ఈ బంద్‌కు విద్యార్థుల తల్లిదండ్రులు అందరు సహకరించాలని కోరారు. ప్రభుత్వం వెంటనే పెండింగ్ ఫీజు బకాయిలు చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు లింగారెడ్డి, శ్రీనివాసచారి, వెంకటేశ్వర్లు, సైదిరెడ్డి, ఆంజనేయులు, సతీష్,ప్రభాకర్, శ్రీధర్ , నాగప్రసాద్, బాలకృష్ణ, రేణుక, కావ్య తదితరులు పాల్గొన్నారు.

## విలీన మహాసభ పోస్టర్ ఆవిష్కరణ

*నేరేడుచర్ల అక్టోబర్ 15 ప్రభాతవార్త*

ఈనెల 20న హైద్రాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన భవన్‌లో 14 రాష్ట్రాలలో అసంఘటిత, సంఘటిత రంగాల్లో పని చేస్తున్న కార్మికులు టి.యు.సి.ఐ లో ఐ.ఎఫ్.టి.యు విలీన సభ పోస్టర్‌ను మంగళవారం నేరేడుచర్లలోని పద్మావతినగర్‌లో ఆవిష్కరించారు. ఉబ్బపల్లి సైదులు, షేక్ రజాక్,. మాతంగి విజయ్, దేవయ్య, తాళ్లూరి రంగయ్య, ఆనంద్, వెంకన్న, తాళ్లూరి లక్ష్మయ్య, షేక్ సయ్యద్ పాల్గొన్నారు.



# పింగిలి శ్రీపాల్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి ఎమ్మెల్సీగా గెలిపించండి

*తుంగతుర్తి 15 ప్రభాతవార్త*

పిఆర్‌టియు టిఎస్ అధికారిక అభ్యర్థి పింగిలి శ్రీపాల్‌రెడ్డిని నల్లగొండ ఖమ్మం వరంగల్ ఉపాధ్యాయ నియోజకవర్గ అభ్యర్థిగా మొదటి ప్రాధ్యాత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పిఆర్‌టియు టిఎస్ రాష్ట్ర అసోషియేట్ అధ్యక్షులు గుజ్జు భాస్కర్ అన్నారు. మంగళవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తంగతుర్తిలో నల్గొండ ఖమ్మం వరంగల్ నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఓటర్ నమోదు కార్యక్రమం ప్రారంభించి మాట్లాడారు. గతంలో ఓటరుగా నమోదు చేసుకున్న ఉపాధ్యాయులందరు మళ్లీ కొత్తగా ఓటరు నమోదు చేసుకోవాలని అన్నారు. ఎమ్మెల్సీగా పింగిలి శ్రీపాల్‌రెడ్డిని గెలిపిస్తే రానున్న రోజుల్లో ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించబడతాయని అన్నారు. ఉపాధ్యాయుల సమస్యలపై పిఆర్‌టియు టిఎస్ రాజీలేని పోరాటం చేస్తుందని అన్నారు. ఉపాధ్యాయులు తమ మొదటి ప్రాధాన్యత ఓటు పింగిలి శ్రీపాల్‌రెడ్డికి వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోషియేట్ అధ్యక్షులు జాటోత్ రాజన్న, అసానబాద



చంద్రశేఖర్, గోపగాని ఉపేందర్, జిల్లా బాధ్యులు శ్రీరాములు, సీనియర్ నాయకులు సుందరి శ్రీనివాస్, పిఆర్‌టియు టిఎస్ తుంగతుర్తి మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శి, కార్యవర్గ సభ్యులు సుధీర్‌రెడ్డి, చంద్రశేఖర్, రఘుపతి, తుంగతుర్తి ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు సహదేవ్, యాకయ్య, కృష్ణవేణి, రాజు, నవీన్‌ప్రసాద్, రవికుమార్ బాబు, సునిత, ఇంతియాజ్ బేగం తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి ఎమ్మెల్యే మందుల సామెల్ ఆర్థికసాయం

*తుంగతుర్తి 15 ప్రభాతవార్త*



తుంగతుర్తి మండల పరిధిలోని గొట్టిపర్తి గ్రామానికి చెందిన అందె ముత్తయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే మందుల సామెల్ రూ.5000 ఆర్థికసాయం పంపించగా తుంగతుర్తి మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు చింతకుంట్ల వెంకన్న, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు చిలకల వెంకన్న మంగళవారం మృతుడి కుటుంబాన్ని పరామర్శించి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మందుల సామెల్ పంపించిన ఆర్థికసాయాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ డైరెక్టర్ కేతిరెడ్డి రవిందర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కోతి యాకయ్య, జలగం పరిశ్రమలు, జిలకర శ్రీను, చింతకుంట్ల శివసాయి తదితరులు పాల్గొన్నారు.

# ఇచ్చిన మాటకు కట్టుబడి తెలంగాణ ఉద్యమకారులను ఆదుకోవాలి

*నాగార్జునసాగర్ 15 ప్రభాతవార్త*

తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనివాస్ ఆదేశాల మేరకు మంగళవారం నాగార్జునసాగర్‌లో ఏర్పాటు చేసిన ఉద్యమకారుల సమావేశంలో తెలంగాణ ఉద్యమకారుల రాష్ట్ర ఉపాధ్యక్షులు కాయితీ జానకిరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి దాసరి వెంకన్న మాట్లాడుతూ గత ఎన్నికల సమయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తన మానిఫెస్టోకు సంబంధించి ఇచ్చిన హామీలో భాగంగా ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలంతో పాటు, ఇంటి నిర్మాణం కూడా చేపట్టడం జరుగుతుందని మాటిచ్చారని అందుకు ముఖ్యమంత్రి ఇచ్చిన మాటకు కట్టుబడాలని వారన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమ సమయంలో కేసుల పాలైన ఉద్యమకారులను గుర్తించటానికి ఒక కమిటీని ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులు ఆర్థికంగా చితికిపోయారని ఎక్కడ కూడా జీవనోపాధి దొరకక అనేక ఒడిదుడుకుల



మధ్య వారి జీవితాన్ని సాగిస్తున్నారని ఉద్యమ సమయంలో ఎఫ్ఐఆర్‌లో లేని ఉద్యమకారులను కూడా గుర్తించి వారికి న్యాయం చేయాలని ఉద్యమకారుల న్యాయబద్ధమైన కోరికలను నెరవేర్చే విధంగా ముఖ్యమంత్రి చొరవ తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా నల్గొండ కో ఆర్డినేటర్ అప్పల నాగరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి లవిశెట్టి రవి, జిల్లా ఉపాధ్యక్షులు బొడ్డుపల్లి రామకృష్ణ పాల్గొన్నారు.

# పత్తి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి

## సీపీఐ మండల కార్యదర్శి గుమ్మకొండ వెంకటేశ్వర్ రెడ్డి

*కొండమల్లేపల్లి, అక్టోబర్ 15 ప్రభాతవార్త:*

ప్రభుత్వం వెంటనే పత్తి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని సీపీఐ మండల కార ్యదర్శి గుమ్మకొండ వెంకటేశ ్వర్‌రెడ్డి ఒక ప్రకటనలో ప్రభుత్వాని ్న కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్వింటాళ్ల పత్తికి ప్రభుత్వం రూ.7521 మద్దతు ధర ఇస్తుండగా సీపీఐ కేంద్రాలు మండలంలో ఏర్పాటు కాకవ ోవడంతో రైతులు దిక్కు తోచక దళారులకు క్వింటాళ్ల పత్తిని కేవలం రూ.4500 నుంచి 5000కు అమ్ముకొని అప్పుల పాలవుతున్నారని అన్నారు. ఈ సంవత్సరం భారీ వర్షాల కారణంగా ఆరుగాలం కష్టపడి పండించి చేతికి వచ్చిన కొద్దిపాటి పంటను అమ్ముకునే సదుపాయం లేక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశ్వారు. ఒక్క ఎకరాకు రైతులు పెట్టుబడి రూ.30వేల నుంచి రూ.40వేల వరకు పెట్టి పత్తిని పండించగా ప్రతి సంవత్సరం సీసీఐ కొనుగోలు కేంద్రాలు సరైన సమయంలో ఏర్పాటు చేయకపోవడం వలన రైతులు అప్పుల ఊబిలో కూరకపోతున్నారని అన్నారు. గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం పురుగుల మందుల ధరలు నాలుగు రెట్లు పెరిగాయని అన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి రైతులు నష్టపోకముందే పత్తి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.



# ఎమ్మెల్యే సామేలు కృషితో నిండుకుండల్లా చెక్ డ్యాంలు

## హర్షం వ్యక్తం చేసిన పీఏసీఎస్ చైర్మన్ నిరంజన్ రెడ్డి

*అడ్డగూడూరు ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత స్థానిక ఎమ్మెల్యే మందుల సామేలు కృషితో బిక్కేరు వాగులోకి తొలిసారి గోదావరి విడుదలైన చెక్ డ్యాంలు నిండుకుండల తినిపిస్తున్నాయని చైర్మన్ కొప్పుల నిరంజన్ రెడ్డి అన్నారు. గోదావరి జలాలల రకా సందర్భంగా హర్షం వ్యక్తం చేస్తూ మంగళవారం మండల పరిధిలోని చిన్న పడిశాల చెక్ డ్యాం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి ఎమ్మెల్యే మందుల సామేలు చిత్రపటానికి పాలభిషేకం చేశారు. ఈ సందర్భంగా పీఏసీఎస్ చైర్మన్ నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ.. వర్షాలు ఎక్కువగా లేక వరిపొలాలు ఎండిపోతున్న సమయంలో ఉద్యమకారుడు, రైతు బాధవుడు ఎల్లప్పుడూ రైతుల బాగోగుల కోసమే తాపత్రయపడే ఎమ్మెల్యే సామేలు, సీఎం రేవంత్ రెడ్డి, నీటి పారుదల మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని ఒప్పించి బిక్కేరు వాగులోకి గోదావరి జలాలు రప్పించారని అన్నారు. గోదావరి జలాలతో బిక్కేరు ప్రాంత పరిసర గ్రామాల రైతన్నల కళ్ళల్లో ఆనందం కలిగిందని ఆయన తెలిపారు. దేశం కోసం ప్రాణాలు త్యాగం చేసిన చరిత్ర గాంధీ కుటుంబానిదన్నారు.



రానున్న ఏ ఎన్నికైన కాంగ్రెస్ గెలుపుకు కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు తీగల గోవర్ధన్ రెడ్డి, మాజీ ఎంపీపీ ఓర్సు లక్ష్మి పురుషోత్తం, మాజీ ఎంపీటీసీ చెన్నయ్య, మాజీ సర్పంచి యేసు రత్నం, నాయకులు బిక్షం రెడ్డి, భాస్కర్ గౌడ్, రాంనర్స య్య, నవీన్, కృష్ణ, పాపయ్య, మల్లేష్, కృష్ణ రెడ్డి, సైదులు తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో అబ్దుల్ కలాం జయంతి వేడుకలు

*మోత్కూర్ ప్రభాతవార్త:*

భారత రత్న, మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా ముదిరాజ్ సంఘం ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షులు బుంగపట్ల యాకయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిఒచారు. ఈ సందర్భంగా అబ్దుల్ కలాం చిత్రపటానికి పూల మాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట ్లాడుతూ.. ప్రతిభకు పేదరికం అడ్డు కాదని నిరూపించిన మం ్రనీయుడు, దేశ రక్షణ రంగం దిశను మార్చిన క్షిపని పితామహుడు అన్నారు. అంతరిక్ష పరిశోధనలతో ఇండియా కలలకు రెక్కలను తొడిగారన్నారు. రాష్ట్రపతిగా యువతకు స్ఫూర్తి మంత్రంగా నిలిచారని కొనియాడారు.



# గ్రామ పారిశుద్ధ్య కార్మికులకు దుస్తులు పంపిణీ

*అడ్డగూడూరు, ప్రభాతవార్త:*

మండలంలోని కోటమర్తి గ్రామంలో పనిచేస్తున్న పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులను మంగళవారం గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ పాశం యాదమ్మ సత్యనారాయణ గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద దుస్తులు ఇటీవల గ్రామంలో జరుపుకున్న దసరా సందర్భంగా గ్రామంలో పరిశుభ్రత, మురికి కాలువలు శుభ్రం, చెత్త తీసివేత గ్రామ అభివృద్ధిలో కార్మికుల సేవలను వారు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ చిప్పలపెల్లి బాలు, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు చిత్తలూరి సోమన్న, సింగిల్ విండో డైరెక్టర్ వేముల బిక్షం, గూడ శీను, చిత్తలూరి చంద్రమౌళి, ముద్రరబోయిన లచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.



# పారిశుధ్యం సక్రమంగా నిర్వహించాలి

*మోత్కూర్ ప్రభాతవార్త:*

మోత్కూర్ మండల పరిషత్‌లో గ్రామ పంచాయతీ కార్యదర్శులు, గ్రామ ప్రత్యేక అధికారులతో సమీక్ష సమావేశాన్ని మండల ప్రత్యేక అధికారి యాదయ్య నిర్వహించారు. గ్రామాలలో తాగునీటి ఎద్దడి రాకుండా చూడాలని, పారిశుధ్యం సక్రమంగా నిర్వహించాలని అన్నారు. ఇందిరమ్మ కమిటీలను త్వరగా వేయాలని పేర్కొన్నారు. నిబంధనల మేరకు గ్రామపంచాయతీల తీర్మానంతో ఇందిరమ్మ కమిటీలను పూర్తి చేయాలన్నారు. సమావేశంలో ఎంపీడీవోతో పాటు వివిధ శాఖల అధికారులు గ్రామ ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు.

# కళా నైపుణ్యాల ప్రతిభను వెలికితీసేందుకే కళాఉత్సవ్ పోటీలు

## - డీఈవో కె.రాము



*జనగామ టౌన్, అక్టోబరు 15 ప్రభాతవార్త :*
విద్యార్థుల్లోని వివిధ కళా నైపుణ్యాల ప్రతిభను తెలుసుకోవడానికి వారిని ప్రోత్సహించేందుకు కళా ఉత్సవ్ పోటీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి కె.రాము మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్‌సీఈఆర్‌డీ (ఢిల్లీ), రాష్ట్ర విద్యాశాఖ సమగ్ర శిక్షాభియాన్ ఆధ్వర్యంలో కళా ఉత్సవ్ 2024వేదికగా జిల్లాస్థాయిలో ఈనెల 17,18తేదీల్లో జనగామలోని ఏకశిలా బీఈడీ కాలేజీలో ఈ కళా ఉత్సవ్ పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. స్వర సంగీతం, వాయిద్య సంగీతం, నృత్యం, నాటకం, దృశ్యకళ, సాంప్రదాయక కథలు చెప్పడం వంటి ఆరు అంశాలపై కళ్యా ఉత్సవ్ పోటీలు ఉంటాయని పేర్కొన్నారు. ఉప అంశాలుగా జానపద, గిరిజన, సాంప్రదాయ, దేశభక్తి, ఆధ్యాత్మిక, డోల్, డోలక్, డ్రాయింగ్, పెయింటింగ్ ఏకపాత్రిభినయం లాంటి ఇతర ప్రదర్శనలు కూడా ఉంటాయన్నారు. జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల్లో 9నుంచి ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం చదివే విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొనవచ్చునన్నారు. ఈ నెలాఖరులో రాష్ట్రస్థాయి పోటీలు, నవంబర్‌లో జాతీయస్థాయి కళా ఉతవ్ పోటీలు ఉంటాయని తెలిపారు. విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొనెలా ప్రధానోపాధ్యాయులు, ప్రిన్సిపాల్‌లు చర్యలు తీసుకోవాలని డీఈవో కోరారు.

# పారిశుద్ధ్య కార్మికుడి వీరంగం

### -కాలనీవాసులపై బూతుల పురాణం

### -మీకు దిక్కున చోట చెప్పుకోండి అంటూ ఆగ్రహం

### -ఎక్కువ మాట్లాడితే తంతా అంటూ బెదిరింపులు

*హసన్ పర్తి, అక్టోబర్ 15, ప్రభాతవార్త:*
గ్రేటర్ వరంగల్ పరిధిలోని 66వ డివిజన్‌లో పారిశుద్ధ్య కార్మికుడిగా విధులు నిర్వహిస్తున్న ఓ వ్యక్తి కాలనీవాసులపై చేసిన వీరంగం మంగళవారం డివిజన్‌లో చర్చనీయాంశంగా మారింది. డివిజన్‌లోని గాంధీనగర్ కాలనీలో మంగళవారం పారిశుద్ధ్య కార్మికులు రోడ్డుపై ఉన్న చెత్తను వుడ్చి ఓ ఇంటి ముందు కుప్పగా చేర్చడంతో వివాదం మొదలైనట్లు కాలనీవాసులు పేర్కొన్నారు. ఇంటి యజమాని చెత్తను ఇంటి ముందు నుంచి తీసేయండి అంటూ ఓ కార్మికురాలుకి చెప్పడంతో, ఆమె వినిపించుకోకుండా వెళ్ళిపోయినట్లు ఆ ఇంటి యజమాని తెలిపాడు. ఆ తరువాత ఆమె మరో కార్మికుడు(జవాను)తో కలిసి వచ్చి ఇంటి యజమానితో వాగ్వివాదానికి దిగడంతో గొడవ తీవ్ర స్థాయికి చేరింది. ఆ సమయంలో ఆమె తోడుగా వచ్చిన కార్మికుడు ఇంటి యజమానిని నానా బూతులు తిడుతూ నీ ఇంటి చెత్తను నీ ఇంట్లోనే ఉంచుకోవాలని, బయట పోస్తే బాగుండదని హెచ్చరించినట్లు కాలనీవాసులు తెలిపారు. దీంతో ఆగ్రహానికి గురైన ఇంటి యజమానికి జవాన్‌కు మధ్య బూతుల పురాణం మొదలైనట్లు, ఒక సమయంలో జవాను నీకు దిక్కున చోట చెప్పుకో, ఎవడు ఏమి చేయలేదు అంటూ ఇంటి యజమాని మీదకు వెళ్లి దురుసుగా ప్రవర్తించాడని వారు పేర్కొన్నారు. ఇద్దరి మధ్య తీవ్ర స్థాయికి చేరుకున్న వాగ్వివాదం ఒకానొక సమయంలో చేతులు చేసుకునే వరకు వెళ్లిందని, ఆ సమయంలో జవాను సహనం కోల్పోయి ఇంటి యజమానిపై చేయి చేసుకోవడానికి సైతం వెనుకాడలేదని కాలనీవాసులు పేర్కొన్నారు. ఇంటి యజమాని భార్య జోక్యం చేసుకొని గొడవను సద్దు మనిగేటట్లు తెలిసింది. ఇదే తంతు కొన్ని రోజుల క్రితం డివిజన్‌లో అక్కడక్కడ చోటు చేసుకున్నట్లు డివిజన్ ప్రజలు బహిర్గతంగానే చెప్పుకుంటున్నారు. ఇలాంటి సంఘటనలు చోటు చేసుకున్నప్పుడు డివిజన్ పెద్దగా ఉన్న కార్పొరేటర్ సమస్యను పరిష్కరించాలి గాని ఏమీ పట్టనట్లు వ్యవహరించడంతో సమస్య తీవ్ర స్థాయికి చేరుకుంటుందని, ఇది సరైన పద్ధతి కాదని పలువురు వ్యక్తులు సూచిస్తున్నారు. పరిశుద్ధ కార్మికులు గ్రామ సేవకులుగా సేవలు అందించడం వారి విధిలో భాగంగా భావించాలి గాని, ప్రజలపై వారి అక్కసును వెలిబుచ్చడం మంచిది కాదని డివిజన్ ప్రజలు కోరుతున్నారు. ఇప్పటికైనా పారిశుద్ధ కార్మికులు ప్రజల పట్ల సేవా భావాన్ని కలిగి ఉండాలని, ప్రజలు సైతం పారిశుద్ధ్య కార్మికులను గౌరవభావంతో చూడడం నేర్చుకోవాలని పలువురు ప్రముఖులు సూచిస్తున్నారు. కాలనీవాసులపై ఆగ్రహం వ్యక్తం చేసిన సదరు వ్యక్తిని ఉన్నత అధికారులు మందలించి, మరోసారి ఇలాంటి సంఘటనలు జరగకుండా చూడాలని డివిజన్ ప్రజలు కోరుకుంటున్నారు.

# వరి కోతలు మొదలైన పత్తాలేని కొనుగోలు కేంద్రాలు.. ఊసేలేని బోనస్ ముచ్చట..?

### -రుణమాఫీ పూర్తయ్యేది ఎప్పుడు.. రైతు భరోసా వచ్చేది ఎన్నడు..?

### -బోగస్ మాటలు ఆపి.. రైతులకు బోనస్ ఇవ్వండి

### -హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ ధ్వజం



*ప్రభాతవార్త, ఎల్కతుర్తి:*
మండల కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్ మాట్లాడుతూ.. ఆరుగాలు శ్రమించే రైతులను రాజులను చేస్తామని, అధికారం చేపట్టిన రోజే పంట పెట్టుబడి సాయం కోసం రైతు భరోసా అందజేస్తామని, అన్నదాతలు ఎవరు అడగని, ఆచరణలో అమలు కానీ హామీలు ఇచ్చి, అబద్దాల పునాదులపై గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం, ఇచ్చిన హామీలను విస్మరించి రైతులను తీవ్ర ఇబ్బందుల పాలు చేస్తోందని హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ రాష్ట్ర ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. మంగళవారం సతీష్ కుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వరి కోతలు మొదలైన రైతుల పండించిన ధాన్యానికి బోనస్ ఇవ్వాలన్నారు. రైతులకు పెట్టుబడి సాయం అందజేయడంతో పాటు వారు పండించిన ధాన్యానికి బోనస్ ఇవ్వాలని పది నెలల పాలనలో ముఖ్యమంత్రికి రైతులు, ప్రజలు అంటే పట్టింపు లేదనీ, మొదటి సంతకం రుణమాఫీ, బుకాయించి తీరా కొమురెల్లి మల్లన్న, యాదాద్రి నర్సన్న, భద్రాద్రి రామయ్య, సమ్మక్క సారలమ్మ మీద ఒట్టు పెట్టి మాట్లాడిన రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ఎందుకు నిలబెట్టుకోలేకపోయారని ప్రశ్నించారు. రైతు బంధు, రుణమాఫీ, పింఛన్లు, మహాలక్ష్మి ఇస్తామని చెప్పి ఇప్పటి వరకు ఇవ్వలేదని అన్నారు. ఇచ్చిన హామీల అమలు చేయకపోవడంతో రేవంత్ రెడ్డి విఫలమయ్యారని అన్నారు. రైతులు సన్నాలకు మాత్రమే ఇస్తున్నారని, అన్ని రకాల వడ్లకు బోనస్ ఇవ్వాలన్నారు. ప్రభుత్వం చేసిన మోసాలను ప్రతిపక్షంగా వెంటపడి అడుగుతామన్నారు. రైతులెవరు అధైర్య పడొద్దని, బీఆర్ఎస్ పార్టీ మీకు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం మెడలు వంచి మీకు రుణమాఫీ అమలు చేయిస్తామన్నారు. వడ్ల కొనుగోలు కేంద్రాలు ప్రారంభించేందుకు వచ్చే మంత్రిని కాంగ్రెస్ నాయకులను నిలదీయాలని, నియోజకవర్గ రైతులను కోరారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్న, ప్రతిపక్షంలో ఉన్న, ఎప్పుడూ ప్రజల పక్షమే పరితపిస్తామన్నారు. వరదల వల్ల పంట నష్టం పోయిన రైతులకు 10వేలు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు.

# ఈనెల 30లోపు దూరవిద్యా ప్రవేశాల గడువు పొడగింపు

*కేయూ ఎడ్యుకేషన్, అక్టోబరు 15 ప్రభాతవార్త :*
కేయూ దూరవిద్యా కేంద్రం అందిస్తున్న డిగ్రీ, పీజీ డిప్లమో సర్టిఫికెట్ ఒరియంటేషన్ కోర్సులలో 2024-25విద్యా సంవత్సరానికి గాను ప్రవేశాలకు గడువు పొడిగించినట్లు దూరవిద్యా కేంద్రం డైరెక్టర్ ఆచార్య వల్లూరి రామచంనరదం మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులైన అభ్యర్థులు అక్టోబరు 30వరకు దరఖాస్తు చేసుకోవచ్చని వివరించారు. మొత్తం 33కోర్సులలో ప్రవేశాలకు దరఖాస్తు ఆహ్వానిస్తున్నామన్నారు. డిగ్రీలో బీఏ, బీకాం (జనరల్, కంప్యూటర్స్) బీబీఏ, బీఎస్సీ, బీఎల్ఐఎస్సీ, ఎంఏ, తెలుగు ఇంగ్లీష్, హిందీ సంస్కృతం, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్, పొలిటికల్‌సైన్స్, ఎకనామిక్స్, హిస్టరీ, రూరల్ డెవలప్‌మెంట్, సోషియాలజీ, హెచ్ఆర్ఎం, ఎంకామ్, సోషల్ వర్క్, జర్నలిజం అండ్ మాస్ కమ్యునికేషన్స్, ఎమ్మెస్సీ సైకాలజీ, గణితశాస్త్రం, ఎన్విరాన్‌మెంట్ సైన్స్, ఫిజిక్స్ కెమిస్ట్రీ, వృక్ష, జంతుశాస్త్రాలు, ఎంఎల్ఐఎస్సీ ఉన్నాయని, డిప్లమో కోర్సులలో కంప్యూటర్ అప్లికేషన్స్ గైడెన్స్ అండ్ కౌన్సిలింగ్ యోగా సర్టిఫికెట్ కోర్సులలో సీఎల్ఐఎస్సీ మీమిక్రీలో ఒరియంటేషన్ కోర్సులకు ప్రకటన జారీ చేశామని పేర్కొన్నారు. అర్హులైన అభ్యర్థులు అవసరమైన సర్టిఫికెట్‌లు ఫోటో జతచేసి కోర్సు రుసుము ఆన్‌లైన్‌లో గానీ దూరవిద్యా కేంద్రం ఎస్‌బీఐ, ఎక్స్‌టెన్సన్ కౌంటర్ నుంచి చలానా ద్వారా గాని చెల్లించవచ్చునన్నారు. కోర్సులు ఫీజులు మరిన్ని వివరాల కోసం ఫోన్ నం.0870-2461480 / 2461490లలో సంప్రదించాలని ఆచార్య వల్లూరి రామచంద్రం సూచించారు. అర్హులైన అభ్యర్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

# ప్రజల ఆరోగ్యానికి హాని కలిగించొద్దు..!

### -ఫుడ్ ఇన్స్‌పెక్టర్‌కు ఫిర్యాదు చేసిన కాళేశ్వరం మాజీ ఎంపిటీసీ రేవేళ్ళి మమత

*భూపాలపల్లి రూరల్, అక్టోబర్ 15, ప్రభాతవార్త*
రెస్టారెంట్ నిర్వాహకులు ప్రజల ఆరోగ్యానికి హాని కలిగించడం సరికాదని కాళేశ్వరం గ్రామ మాజీ ఎంపీటీసీ రేవెల్లి మమత-నాగరాజు స్పష్టం చేశారు. జిల్లా కేంద్రంలోని ఫ్యామిలీ రెస్టారెంట్ పై ఫుడ్ న్స్పెక్టర్కు ఫిర్యాదు చేసినట్లు ఆమె పెర్కొన్నారు. ఈనెల 14వ తేదిన కటుంబ సమేతంగా ఫ్యామిలీ రెస్టారెంట్‌కి వెళితే బిర్యానీతో పాటు ఇచ్చిన సూపు బుడ్డిపోయి ఉందని ఇదేంటని ప్రశ్నిస్తే రెస్టారెంట్ నిర్వాహకులు దురుసుగా మాట్లాడారని మండిపడ్డారు. ఎవరికైనా చెప్పకుండానే అధికారులంతా తమకు అనుకూలంగానే ఉంటారంటూ హేళనగా మట్లాడరని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే లూజ్ వాటరన బాటిలన ఇవ్వకుండా సీల్ వాటర్ బాటిల్ తమ లోగో అమర్చి కస్టమర్లకు విక్రయిస్తూ అదనపు దోపిడి చేస్తున్నారని విమర్శించారు. ఫ్రిడ్జ్‌ల సైతం చేపలు రొయ్యలు చికెన్ మటన్ మాంసం స్టోరేజీలు ఉన్నట్లు అనుమానం కలుగుతుందని అన్నారు. సంబంధిత శాఖ అధికారులు తక్షణమే చర్యలు చేపట్టాలని ఆమె డిమండ్ చేశారు.

# సీఐటీయులో చేరిన కేయూ ఉద్యోగ కార్మికులు

*కేయూ ఎడ్యుకేషన్, అక్టోబరు 15 ప్రభాతవార్త :*
కేయూలో పనిచేస్తున్న కాంట్రాక్టు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు 40మంది మంగళవారం సీఐటీయు జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ యూనివర్శిటీస్ రాష్ట్ర అధ్యక్షులు మెట్టు రవి ఆధ్వర్యంలో కేయూలో జరిగిన సమావేశంలో చేరారు. సీఐటీయులో చేరిన వారికి రాగుల రమేష్ కండువాల కప్పి ఆహ్వానించారు. ఈసందర్భంగా రమేష్ మాట్లాడుతూ ఐక్యత పోరాటం నినాదంతో సీఐటీయు గత 50సంవత్సరాలుగా ఉద్యోగ కార్మిక సమస్యలను పోరాడి సాధించిందని, దానికి ఆకర్షితులై చేరుతున్న వారి సమస్యలపట్ల రాబోయే కాలంలో ఐక్యంగా ఉద్యమాలు నిర్వహిస్తామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం యూనివర్శిటీ ఉద్యోగ కార్మికులకు ఈఎస్ఐ పీఎఫ్ సౌకర్యం కల్పించి క్రమబద్ధీకరణ చేయాలని ఈసందర్భంగా రాగుల రమేష్ డిమాండ్ చేశారు. యూనివర్శిటీలకు ఇవ్వాల్సిన గ్రాండ్లను కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వకుండా జాప్యం చేస్తున్నారని దీంతో విద్యార్థులకు నాణ్యమైన విద్య, ఉద్యోగులకు కనీస వేతనాలు అందడం లేదని, యూనివర్శిటీల బలోపేతం కోసం రాష్ట్ర బడ్జెట్‌లో నిధులు కేటాయించాలని రమేష్ డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం తీసుకవచ్చిన నాలుగు కార్మిక కోడులను తక్షణమే రద్దుచేసి పాత కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని రమేష్ డిమాండ్ చేశారు. సీఐటీయులో చేరిన వారిలో ఎర్రెల్లి శోభన్‌కుమార్, మామిండ్ల పున్నం చందర్, ఇంద విజయరావ్, అలవాల రంజిత్, దామెర రణధీర్, పత్యం నాగరాజులతోపాటు కార్మికులు పాల్గొన్నారు. కార్యక్రమంలో సీఐటీయు యూనివర్శిటీస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కచ్చకాయల చిరంజీవి, కేయూ అధ్యక్షులు ఆకుతోట రామచందర్, ప్రధాన కార్యదర్శి దేశిని రవికుమార్, పల్లంరాజు, మధు, సందీప్, శోభ, రజిత, సంగల్ శ్రీనివాస్‌లతోపాటు ఆఫీస్ బేరర్స్ పాల్గొన్నారు.

# అంతర్జాతీయ పరిశుభ్రత దినోత్సవం

*భీమదేవరపల్లి, అక్టోబర్ 15, ప్రభాతవార్త :*
అంతర్జాతీయ చేతి పరిశుభ్రత దినోత్సవం ఘనంగా నిర్వహించారు. మంగళవారం రోజున ఎంపీడీవో వీరేశం ఆధ్వర్యంలో మండల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల యందు విద్యార్థులకు హ్యాండ్ వాష్ పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శులు ఆశా వర్కర్లు అంగన్వాడీ టీచర్స్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.



# అద్దె చెల్లిస్తేనే తాళం తీస్తా

### మైనార్టీ గురుకుల పాఠశాల యజమాని బత్తుల లాలయ్య

తుంగతుర్తి 15 ప్రభాతవార్త

గత ఏడాది కాలంగా అద్దె బకాయిలు చెల్లించనందుకు తుంగతుర్తిలోని తెలంగాణ మైనార్టీ గురుకుల పాఠశాల నిర్వహిస్తున్న ప్రైవేట్ భవనంలో నడుస్తున్న మేరకు ఇంటి యజమాని మంగళవారం ఉదయం తాళం



వేసుకున్నారు. దసరా సెలవులు ముగించుకోని మంగళవారం పాఠశాల విధులకు హాజరయ్యేందుకు వచ్చిన ప్రిన్సిపాల్‌కు మరియు సిబ్బందికి తాళాలు వేసి ఉండడంతో అవాక్కయ్యారు. ప్రిన్సిపాల్ ఉమారెడ్డితో పాటు



ఇతర సిబ్బందిని పాఠశాల భవన యజమాని లోనికి వెళ్లనివ్వలేదు. దీంతో వారంతా పాఠశాల ముందు రోడ్డుపైనే ఉండాల్సి వచ్చింది. ఈ సందర్భంగా ఇంటి యజమాని బత్తుల లాలయ్య మాట్లాడుతూ గత 12 మాసాలుగా ప్రభుత్వం అద్దె బకాయిలు చెల్లించడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రతి నెల అద్దె బకాయిలు చెల్లించాలని పేర్కోంటూ రాష్ట్ర సంఘం ఆధ్వర్యంలో అధికారులకు వినతి పత్రాలు ఇచ్చి విసిగిపోవడంతో పాటు చివరకు భవనాలకు తాళాలు వేస్తామని నోటీసులు ఇచ్చామని అయినా ప్రభుత్వానికి స్పందన లేదని అన్నారు. బకాయిలు చెల్లించిన పిదపనే తాళాలు తీస్తామని స్పష్టం చేశారు. తాము అప్పులతో సతమతమవుతున్నామని అన్నారు. అద్దె వస్తే నెలతో పాటు కుటుంబం తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి స్పష్టమైన హామీ ఇస్తేనే తప్ప తాళాలు తీసే ప్రసక్తే లేదని అన్నారు.

# ధరలను అరికట్టడంలో విఫలం

### అక్టోబర్ 17 నుండి 28 వరకు దేశవ్యాప్త ఆందోళన

### మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి

ప్రభాతవార్త, సూర్యాపేట :

దేశవ్యాప్తంగా రోజురోజుకు పెరుగుతున్న అధిక ధరలకు వ్యతిరేకంగా అక్టోంబర్ 17 నుండి 28 వరకు జరిగే దేశవ్యాప్త ఆందోళన జయప్రదం చేయాలని సిపిఐ (ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మల్లు వెంకట నరసింహారెడ్డి భవన్‌లో జరిగిన సిపిఐ (ఎం) సూర్యాపేట జిల్లా కార్యదర్శి వర్గం సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై ఆయన మాట్లాడుతూ దేశంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి నేటి వరకు దేశవ్యాప్తంగా అన్నిరకాల నిత్యవసర వస్తువల ధరలు రోజురోజుకు పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పెరుగుతున్న ధరలను అరికట్టేందుకు చర్యలు చేపట్టడంలో కేంద్ర బిజెపి ప్రభుత్వం గోరంగా వైఫల్యం చెందిందని విమర్శించారు. పెరిగిన ధరలతో పేద, మధ్యతరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ధరల భారం ప్రజలపై పడకుండా ప్రత్యామ్నా ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రభుత్వ ఆహార సంస్థలో మెలుగుతున్న బియ్యం, గోదుమలు తదితర వస్తువులను పేదలకు ఉచితంగా పంపిణీ చేయాలన్నారు. బ్లాక్ మార్కెట్‌లో నిలువ ఉంచిన నిత్యవసర వస్తువులను వెలికి తీసి పేదలకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటిని వెంటనే అమలు చేయాలని కోరారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం హైడ్రా పేరుతో పేద, మధ్యతరగతి కలగకుండా చూడాలన్నారు. మూసి కాలువపై నివాసముంటున్న పేదలకు ప్రత్యామ్నాయం ఏర్పాటు చేసి వారికి ఇల్లు నిర్మించిన తర్వాత పేదల ఇండ్లను కూల్చి వేయాలని సూచించారు. రైతు బంధు, రైతు రుణమాఫీ పూర్తిచేయాలని అమలు చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం రాజకీయ ప్రయోజనాలను పక్కకు పెట్టి ప్రజా ప్రయోజనాలు, అభివృద్ధిపై దృష్టిసారించాలని సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం సిపిఐ(ఎం) నిరంతరం కష్టజీవుల హక్కుల కోసం పోరాటాలు నిర్వహిస్తుందన్నారు. సిపిఐ(ఎం) పార్టీ గ్రామ స్థాయి నుండి, ఆల్ ఇండియా



స్థాయి వరకు మహాసభలు నిర్వహిస్తున్నామని ఈ మహాసభల సందర్భంగా లోపాలను సవరించుకొని భవిష్యత్ కర్తవ్యాలను రూపొందించుకొని పార్టీ విస్తరణపై దృష్టి పెడుతున్నామన్నారు. ఈ మహాసభల విజయవంతం కై ప్రజలందరూ సహాయ సహకారాలు అందించాలని కోరారు. సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సిపిఐ (ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి, సిపిఐ (ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు, మట్టిపల్లి సైదులు, మేదరమెట్ల వెంకటేశ్వరరావు, నగరపు పాండు, కోట గోపి, చెరుకు ఏకలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ స్కాలర్‌షిప్‌లు మంజూరు చేసి డిగ్రీ కళాశాలను కాపాడాలి

### ప్రియదర్శినీ విద్యా సంస్థల చైర్మన్ పశ్య శ్రీనివాసరెడ్డి

హుజూర్‌నగర్‌టౌన్ అక్టోబర్ 15 ప్రభాతవార్త

రాష్ట్రంలో ప్రైవేట్ కళాశాలలకు రావలసిన పెండింగ్ స్కాలర్‌షిప్‌లు (ఆర్‌టిఎఫ్) విడుదల చేసి ప్రైవేట్ కళాశాలలను ప్రభుత్వం ఆదుకోవాలని ప్రియదర్శినీ విద్యా సంస్థల చైర్మన్ పశ్య శ్రీనివాసరెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రైవేట్ డిగ్రీ, పిజి కళాశాలల యాజమాన్యాలు ఇచ్చిన పిలుపు మేరకు రెండవరోజు మంగళవారం ప్రియదర్శినీ డిగ్రీ కళాశాలకు తాళం వేసి అధ్యాపకులతో కలసి నిరసన వ్యక్తం చేసి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ప్రభుత్వం అందించే స్కాలర్‌షిప్‌లతో విద్యా సే వలు అందిస్తున్న ప్రైవేట్ కళాశాలలు సంవత్సరాల తరబడి ప్రభుత్వం అందించాల్సి న స్కాలర్ షిప్‌లు ఇవ్వకపోవడంతో ఇప్పటికే జిల్లాలో అనేక డిగ్రీ, ఇంటర్ కళాశాలలు మూత పడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం విద్యార్థుల పట్ల చిత్తశుద్ధి ఉంటే వెంటనే స్కాలర్‌షిప్‌లు విడుదల చేసి వారి చదువులకు సహకరించాలని కోరారు. లేని ఎడల ఉద్యమం ఉధృతం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ మట్టపల్లి రవీందర్, జూనియర్ కళాశాల ప్రినిపా ల్ సిహెచ్.బాల సైదులు, అధ్యాపకులు కనకాంబర్ కుమార్, జక్కుల రమేష్, కోలాహలం లక్ష్మణ్‌రాజు, వెంకటేశ్వర్లు, దగ్గుపాటి రమేష్, శిరీష, అస్మా, అమూల్య, పుష్పలత, రేణుక తదితరులు పాల్గొన్నారు.



# చిత్తడి రోడ్డుతో చిట్టిప్రోలుగూడెం గ్రామస్థుల తిప్పలు

నేరేడుచర్ల అక్టోబర్ 15 ప్రభాతవార్త



ప్రభుత్వాలు మారినా మా గ్రామ రోడ్డు పరిస్థితి మారడం లేదంటూ మండలంలోని దిర్శించర్ల గ్రామ పంచాయితీ పరిదిలోని చిట్టిప్రోలుగూడెం గ్రామ ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఏకంగా మంగళవారం బిటి రోడ్డు నిర్మాణం చేపట్టాలని కోరుతూ గ్రామస్తులు అందరు ఏకధాటిగా ప్రభుత్వానికే లేఖ రాశారు. దిర్శించర్ల గ్రామం నుంచి ముత్యాలమ్మ కుంటకు సుమారు 3 కిలోమీటర్ల దూరం ఉంటుంది. మార్గమద్యలోనే చిట్టిప్రోలుగూడెం ఉంటుంది. అటు మిర్యాలగూడకు ఇటు నేరేడుచర్లకు రావాలంటే ఈ దారే దిక్కు. కానీ ఈ రహదారి చిన్నపాటి వర్షానికే మొత్తం బురదమయంగా తయారై వాహనదారులు, పాదాచారులు నడవలేని పరిస్థితి నెలకొంది. కనీసం ఆరుగాలం కష్టపడి పండించిన పంటను ఈ దారిలో ఇంటికి తీసుకువచ్చే పరిస్థితి లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ రోడ్డు సక్రమంగా లేని కారణంగా చాలా మంది బైక్‌లు స్కిడ్ అయిన కిందపడి కాళ్లు, చేతులు విరిగిన వారే కనిపిస్తారు. దీంతో విసుగు చెందిన ఆ గ్రామ ప్రజలు ఏకంగా రోడ్‌నిర్మాణం చేపట్టాలని కోరుతూ ప్రభుత్వానికి ఒక పేపర్‌పై సంతకాలు చేసి లేఖ విడుదల చేశారు. ఇప ్పటికైనా అధికారులు స్పందించి రోడ్డు మరమ్మతులు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

# అకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

నేరేడుచర్ల అక్టోబర్ 15 ప్రభాతవార్త

అకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని హుజూర్‌నగర్ నియోజకవర్గ బిఆర్ఎస్ నాయకులు రాపోలు నవీన్‌కుమార్



డిమాండ్ చేశారు. ఆయన మంగళవారం నేరేడుచర్ల మండలం వైకుంఠాపురం రెవిన్యూ పరిధిలో అకాల వర్షాలకు పంట నష్టపోయిన అంకిరెడ్డి పున్నమ్మ పొలాన్ని సందర్శించినసందర్భంగా మాట్లాడుతూ వర్షాలతో నష్టపోయిన వారికి పంట నష్టం కింద రైతులకు ఎకరాకు రూ.10 వేలు పంట నష్టపరిహారం ఇవ్వాలని, మండలంలో అకాల వరా ్షలతో పంటలు దెబ్బతిన్నాయని, అకాల వర్షాలు, వడగండ్ల వానలతో పంట నష్టపోయిన రైతులకు తీరని నష్టం వాటిల్లిందన్నారు. ఈ కార్యక్రమంలో మహిళ రైతు అంకిరెడ్డి పున్నమ్మ, బిఆర్ఎస్ నాయకులు పిన్నపరెడ్డి మల్లారెడ్డి, జిలకర రామస్వామి, రైతులు నూకల సత్యనారాయణరెడ్డి, అంకిరెడ్డి సోమయ్య, సైదులు తదితరులు పాల్గొనా ్నరు.

# ఘనంగా హనుమా చాలీసా పారాయణములు

మేళ్లచెరువు అక్టోబర్ 15 ప్రభాతవార్త

స్థానిక శ్రీపంచముఖ ఆంజనేయస్వామి ఆలయంలో, శ్రీగోదా భూనీళ సమేత శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో, శ్రీనగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవిసమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో, ప్రియా నగర్‌లో వేంచేసియున్న శ్రీకోదండ రామాలయంలో, శ్రీవేణుగోపాలస్వామి ఆలయంలో మంగళవారం సం దర్బంగా హనుమా చాలీసా పారా యణములు, పంచామృత అభిషేకములు, హారతులు, అన ్నప్రసాద వితరణ, దైవనామస్మరణ భజనలు, గుడి సేవలు, విశేష అర్చనలు, పూజలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో సుదర్శన ం ప్రసాదాచా ర్యులు, మోహన కృష్ణమాచార్యులు, నరగిరినాధుని రంగభట్టం ాచార్యులు,నల్లాన్ చక్రవర్తుల వెంకట ప్రసాదాచార్యులు, చెటూ ్లరి వాసు దేవాచార్యులు, జోష్యుల శ్రీరామచంద్రమూర్తి, బొర్రా రాజగోపాలం, స్వర్ణ యాజి వెంకటనారాయణ,వామదేవ శివాచార్యతోపాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.